


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 1 సంచిక : 284 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు బుధవారం 17 జూన్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :284 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE WED 17 JUNE 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## ఏపీలో అద్భుత అవకాశాలు..
# పెట్టుబడులు పెట్టండి

- సింగపూర్ సమ్మిట్‌లో అమరావతి బ్రాండింగ్.. చంద్రబాబు కీలక ప్రసంగం
- సింగపూర్‌లో వరల్డ్ సిటీస్ సమ్మిట్‌లో ప్రసంగించిన సీఎం చంద్రబాబు
- సరికొత్త ఆలోచనలతో అమరావతికి రావాలని పెట్టుబడిదారులకు ఆహ్వానం
- అభివృద్ధికి, సంపద సృష్టికి సైబరాబాద్ నిదర్శనమని వ్యాఖ్య
- ప్రజా రాజధానిగా అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దుతామని వెల్లడి
- సింగపూర్ ఇన్నోవేషన్, టెక్నాలజీ ప్రదర్శన స్టాళ్లను సందర్శించిన ముఖ్యమంత్రి




**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని అవకాశాల గనిగా అభివర్ణించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సరికొత్త ఆలోచనలతో పెట్టుబ డులు పెట్టేందుకు ముందుకు రావాలని అంతర్జాతీయ సమాజానికి పిలుపునిచ్చారు. సింగపూర్‌లో జరుగుతున్న 'వరల్డ్ సిటీస్ సమ్మిట్'లో భాగంగా తన పర్యటన రెండో రోజు ఆయన 'కెన్ స్మార్ట్ సిటీస్ లవ్ హ్యూమన్స్' అనే అంశంపై ప్లీనరీలో ప్రసంగించారు. అమరావతిని ఒక ప్రజా రాజధానిగా, ప్రపంచంలోనే అత్యుత్తమ నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దుతున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు.అమరావతిని కేవలం పరిపాలనా నగరంగా కాకుండా, ఒక నాలెడ్జ్ సిటీగా తీర్చిదిద్దుతున్నామని, ఇప్పటికే పలు జాతీయ, అంతర్జాతీయ విద్యాసంస్థలు వస్తున్నాయని

- మిగతా 2లో



## ఏపీ పీఈసెట్ ఫలితాలు విడుదల
## చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

- ఏపీ పీఈసెట్-2026 ఫలితాలను విడుదల చేసిన మంత్రి లోకేశ్
- ఈ ఏడాది మొత్తంగా 89.76 శాతం ఉత్తీర్ణత నమోదు
- మొత్తం 2,958 మంది పరీక్ష రాయగా 2,655 మంది అర్హత
- పురుషుల్లో 92.91 శాతం, మహిళల్లో 81.43 శాతం మంది ఉత్తీర్ణులు
- వెబ్‌సైట్, వాట్సాప్ ద్వారా ఫలితాలు తెలుసుకునే అవకాశం

- మిగతా 2లో



## 'దిశ' ఫెయిల్..
## 'శక్తి' సక్సెస్

- ఏపీలో క్రైం రేటు 14.1 శాతం తగ్గిందన్న అనిత
- గత ప్రభుత్వ హయాంలో దిశ చట్టం అమలు కాలేదని విమర్శ
- ఇప్పటి వరకు 2,366 గంజాయి కేసులు నమోదు చేశామని వెల్లడి

- మిగతా 2లో

## కేంద్ర జలశక్తి మంత్రితో పవన్ భేటీ..
## 'సూరత్ నమూనా'పై కీలక చర్చ!

- సీఆర్ పాటిల్ తో పవన్ కల్యాణ్ భేటీ
- రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో నీటి కొరత తీరలేదని చెప్పిన పవన్
- నదీ జలాల స్వచ్ఛతపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచన

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. ఆయన కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రంలోని తాగునీటి ఎద్దడి, కలుషితమవుతున్న



- మిగతా 2లో

## నీట్ రీ-ఎగ్జామ్ నేపథ్యంలో టెలిగ్రామ్‌పై
# తాత్కాలిక నిషేధం

- భారత్‌లో యాప్‌పై ఆంక్షలు.. స్పందించిన టెలిగ్రామ్ సీఈఓ
- చీటింగ్, తప్పుడు ప్రచారాలను అరికట్టేందుకే ఈ నిర్ణయం
- జూన్ 21న దేశవ్యాప్తంగా నీట్-యూజీ పునఃపరీక్ష
- కేంద్రం చర్యను తప్పుబట్టిన టెలిగ్రామ్ సీఈవో పావెల్ దురోవ్
- ప్లే స్టోర్ నుంచి టెలిగ్రామ్ యాప్‌ను తొలగించిన గూగుల్

**పెన్ పవర్ డెస్క్:**నీట్-యూజీ 2026 పునఃపరీక్షను అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ప్రముఖ మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్‌పై దేశవ్యాప్తంగా జూన్ 22 వరకు తాత్కాలిక ఆంక్షలు విధించింది. పరీక్ష సమయంలో చోటుచేసుకునే అక్రమాలను, తప్పుడు ప్రచారాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) సిఫార్సు మేరకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టంలోని సెక్షన్ 69ఏ కింద ఈ ఆదేశాలు జారీ అయ్యాయి.కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై

- మిగతా 2లో





## జులై మూడో వారంలో 'తల్లికి వందనం'..
## విద్యాశాఖ అధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష

**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్ర విద్యావ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసి, విద్యార్థులకు నాణ్యమైన భవిష్యత్తును అందించే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా, విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ విద్యాశాఖ అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు

- మిగతా 2లో

## ఫీజుల దోపిడీ... భగ్గుమన్న ఏబీవీపీ..
## హైదరాబాద్‌లో ఉద్రిక్తత, పలువురి అరెస్ట్

- ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ కోరుతూ ఏబీవీపీ ఆందోళన
- హైదరాబాద్ లో పాఠశాల విద్యాశాఖ కమిషనరేట్ వద్ద ఉద్రిక్తత
- ఫీజుల నియంత్రణకు వెంటనే చట్టం తేవాలని డిమాండ్
- ప్రభుత్వ హామీలున్నా ఫీజుల పెంపుతో ఇబ్బందులు పడుతున్న తల్లిదండ్రులు
- నిరసనకు దిగిన పలువురు ఏబీవీపీ కార్యకర్తలను అరెస్ట్ చేసిన పోలీసులు




**పెన్ పవర్ డెస్క్:**ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు విచ్చలవిడిగా పెంచుతున్న ఫీజులను అరికట్టాలని, ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపరచాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) మంగళవారం హైదరాబాద్‌లో చేపట్టిన

- మిగతా 2లో

## ఫ్రాన్స్‌లో జీ7 సదస్సు.. కరచాలనం
# చేసుకున్న మోదీ, ట్రంప్




- ఫ్రాన్స్‌లో జరుగుతున్న జీ7 సదస్సుకు ప్రధాని మోదీ హాజరు
- హర్మూజ్ గుండా చమురు సరఫరా సులభతరమైందన్న ట్రంప్
- రష్యా చమురుపై త్వరలో మళ్లీ ఆంక్షలు విధిస్తామని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:**ఫ్రాన్స్‌లోని ఇవియాన్‌లో జరుగుతున్న జీ7 శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. మంగళవారం నిర్వహించిన కీలకమైన 'ఔట్‌రీచ్ సెషన్'లో భాగంగా ఆయన ప్రపంచ నేతలతో కలిసి

- మిగతా 2లో

## దక్షిణ కోస్తాంధ్ర వరకు
# విస్తరించిన ద్రోణి

**పెన్ పవర్ డెస్క్:**విశాఖపట్నం(ఏయూ ప్రాంగణం): తూర్పు విదర్భ, తెలంగాణ మీదుగా దక్షిణ కోస్తాంధ్ర వరకు ద్రోణి విస్తరించి ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. 'బుధవారం విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, ఏలూరు,

- మిగతా 2లో





## కాంగ్రెస్ వైఖరిపై బండి సంజయ్ నిప్పులు..
## తెలంగాణకు రూ. 10 లక్షల కోట్లు కేటాయించామని వెల్లడి

- తెలంగాణ ప్రగతికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్న బండి సంజయ్
- అక్రమ వలసదారుల ఓట్లపై కాంగ్రెస్ ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్న
- తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని వ్యాఖ్య

**పెన్ పవర్ డెస్క్:**తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునే ప్రసక్తే లేదని, ప్రధా ని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం తెలంగాణ ప్రగతికి ఎల్లప్పుడూ

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# టీడీపీ, జనసేనల మధ్య గ్యాప్ పెరిగిందా?

ఆంధ్రప్రదేశ్ లో కూటమి పార్టీల మధ్య సఖ్యత లేదన్నది స్పష్టంగా కనిపిస్తుంది. ముఖ్యంగా ప్రభుత్వంపై విపక్ష వైసీపీ చేస్తున్న ఆరోపణలకు టీడీపీ మాత్రమే సమాధానం చెప్పుకోవాల్సి వస్తుంది. కానీ కూటమిలో ప్రధాన మిత్ర పక్షంగా ఉన్న జనసేన మాత్రం అస్సలు విపక్షాల విమర్శలకు కనీసం సమాధానం చెప్పడం లేదు. కౌంటర్ ఇవ్వడం లేదు. ఈ పరిణామాలు కింది స్థాయి కార్యకర్తలకు తప్పుడు సంకేతాలు వెళుతున్నాయి. అసలు కూటమి పార్టీల్లో సమన్వయం ఉందా? లేదా? అన్న అనుమానం పార్టీ నేతలు, కార్యకర్తల్లో మొదలయింది. ఇందుకు కారణాలు ఏంటనేది బయటకు తెలియకపోయినా జనసేన మౌనంగా ఉండటం ఎన్నో సందేహాలకు తావిస్తుంది.

**మెగా డీఎస్సీపై వైసీపీ...**

గత కొంతకాలంగా వైసీపీ మెగా డీఎస్సీ పై తీవ్ర ఆరోపణలు చేస్తుంది. మెగా డీఎస్సీలో భారీగా అవకతవకలు జరిగాయని వైసీపీ ఆరోపిస్తుంది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నుంచి కింది స్థాయి నేతల వరకూ మీడియా సమావేశాల్లోనూ, సోషల్ మీడియాలోనూ మెగా డీఎస్సీపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తుంది. మెగా డీఎస్సీ కింద 16వేల ఉద్యోగాలను కూటమి ప్రభుత్వం భర్తీ చేసింది. ఉద్యోగాలు వచ్చిన ప్రతి ఒక్కరికీ పెద్ద పండగలా చేస్తూ అందరికీ టీడీపీ నేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, బేజేపీ చీఫ్ మాధవ్ లు కలసి నియామక పత్రాలను అందచేశారు. విద్యాశాఖకు మంత్రి నారా లోకేశ్ పర్యవేక్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో కనీసం డీఎస్సీపై వైసీపీ చేసిన ఆరోపణలపై జనసేన స్పందించకపోవడం చర్చనీయాంశమైంది.

**మంత్రివర్గంలో కలసి ఉన్నా...**

మంత్రివర్గంలో జనసేన కలసి ఉంది. ప్రభుత్వంపై వస్తున్న ఆరోపణలకు కలసి కట్టుగా సమాధానం చెప్పాల్సి ఉన్న సమయంలో జనసేన మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. అందులోనూ లోకేశ్ నేతృత్వం వహిస్తున్న శాఖలో అవినీతి ఆరోపణలు వస్తే కూటమి మిత్ర పక్షాలన్నీ కలసి వాటిపై వివరణ ఇవ్వాల్సి ఉండగా కేవలం టీడీపీ నేతలు మాత్రమే దీనిపై వివరణలు ఇస్తున్నారు. అలాగే వైసీపీ ఆరోపణలను ఖండిస్తున్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ నుంచి మంత్రులు, ఎమ్మెల్యేల వరకూ మెగా డీఎస్సీపై వైసీపీ చేసిన ఆరోపణలకు ఏ మాత్రం స్పందించకపోవడంతో ఎందుకిలా జరుగుతుందన్న అనుమానాలు బయలుదేరాయి. మొత్తం మీద జనసేన వ్యవహారం టీడీపీ లోని కొందరి నేతలకు మింగుడు పడటం లేదు.

# ఏపీలో అద్భుత అవకాశాలు.. పెట్టుబడులు పెట్టండి

- మొదటి పేజీ తరువాయి

చంద్రబాబు వివరించారు. క్రీడలు, ఆర్థిక, విజ్ఞానం, న్యాయ, పర్యాటక, ఆరోగ్యం, మీడియా వంటి థీమ్ లతో అమరావతిని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. క్వాంటం కంప్యూటింగ్ హబ్, డిజిటల్ మౌలిక వసతులు దీనికి ప్రత్యేకతను తెస్తాయని పేర్కొన్నారు. 21 కిలోమీటర్ల కృష్ణా నది తీరం వెంబడి వాటర్ ఫ్రంట్ సిటీగా, ఇన్నర్-ఔటర్ రింగ్ రోడ్లు, ఐకానిక్ వంతెనలతో అమరావతి అద్భుతంగా రూపుదిద్దుకోనుందని అన్నారు. సైక్లింగ్, వాకింగ్ ట్రాక్‌లు, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్, భూగర్భ యుటిలిటీస్, గ్రీన్ ఎనర్జీ, నెట్ జీరో ఉద్గారాల లక్ష్యంగా రాజధాని నిర్మాణం జరుగుతోందని చెప్పారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా, తమ పిలుపు మేరకు రైతులు 35 వేల ఎకరాల భూమిని స్వచ్ఛందంగా రాజధాని కోసం ఇచ్చారని, ఆ భూమిని అభివృద్ధి చేసి రైతులకు ప్లాట్ల రూపంలో తిరిగి ఇచ్చే ల్యాండ్ పూలింగ్ మోడల్‌ను ఆయన సదస్సులో వివరించారు. అభివృద్ధి ద్వారానే సంపద సృష్టి సాధ్యమని చెప్పేందుకు తాను గతంలో నిర్మించిన సైబరాబాద్‌ను చంద్రబాబు ఉదాహరణగా చూపారు. "25 ఏళ్ల క్రితం నేను ఐటీ గురించి మాట్లాడాను. భవిష్యత్తును ముందుగానే ఊహించి 'ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్' తీసుకున్నాం. దాని ఫలితంగానే నేడు తెలుగువారు తలసరి ఆదాయంలో ముందున్నారు. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) గురించి ఆలోచిస్తున్నాం," అని ఆయన అన్నారు. నాడు తాను నిర్మించిన సైబరాబాద్ నేడు తెలంగాణకు ప్రధాన ఆదాయ వనరుగా మారిందని, ఒకప్పుడు ఎకరం రూ.2 లక్షలు ఉన్న భూమి ఇప్పుడు రూ.200 కోట్లకు పెరిగిందని గుర్తు చేశారు. రాష్ట్ర విభజన తర్వాత మరోసారి కొత్త నగరాన్ని నిర్మించే అవకాశం తనకు దక్కిందని పేర్కొన్నారు.

ప్రసంగం అనంతరం, సదస్సు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సింగపూర్ ఇన్నోవేషన్, టెక్నాలజీ ప్రదర్శన స్టాళ్లను ముఖ్యమంత్రి సందర్శించారు. సింగపూర్ పెవిలియన్‌లోని అత్యాధునిక పట్టణాభివృద్ధి నమూనాలను, 'ఇన్నోవేటర్స్ అలే'లో స్టార్టప్‌ల ఆవిష్కరణలను, గూగుల్ స్టాల్‌ను ఆసక్తిగా పరిశీలించారు. టెక్నాలజీ ఆధారిత పాలనలో సింగపూర్ అనుభవాలను అడిగి తెలుసుకున్నారు.

## 'దిశ' ఫెయిల్.. 'శక్తి' సక్సెస్

ఏ రాష్ట్రానికైనా పెట్టుబడులు, పరిశ్రమలు రావాలంటే అక్కడ శాంతిభద్రతలు పటిష్ఠంగా ఉండాలని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ఈరోజు నిర్వహించిన మీడియా సమావేశంలో కూటమి ప్రభుత్వ పోలీసింగ్ తీరుపై ఆమె పూర్తి స్థాయి రిపోర్ట్ కార్డ్‌ను బయటపెట్టారు. గత ప్రభుత్వ హయాంలో 'దిశ' చట్టం అమలు కాలేదని విమర్శిస్తూ.. తమ హయాంలో క్రైం రేట్ గణనీయంగా తగ్గిందని లెక్కలతో సహా వివరించారు. ఏపీలో క్రైం రేటు 14.1 శాతం తగ్గిందని హోంమంత్రి వెల్లడించారు. సీసీటీవీలు, డ్రోన్ టెక్నాలజీ వాడకం వల్లే ఇది సాధ్యమైందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాల టార్గెట్ పెట్టుకోగా, ఇప్పటికే 70 శాతం పూర్తి చేశామని, నేరం జరిగిన 24 గంటల్లోనే నిందితులను పట్టుకుంటున్నామని చెప్పారు. మహిళలపై నేరాల్లో 6.9 శాతం తగ్గుదల నమోదైందని తెలిపారు. తాము ఐజీ స్థాయి అధికారితో 'శక్తి యాప్' తెచ్చామని, దీనిని 1.5 కోట్ల మంది డౌన్లోడ్ చేసుకున్నారని తెలిపారు. లైంగిక నేరాల దర్యాప్తు నాణ్యత 31 శాతం నుంచి ఏకంగా 90 శాతానికి పెరిగిందని, 591 మందికి శిక్షలు పడ్డాయని వివరించారు. 'ఈగల్ టీమ్' ద్వారా నార్కోటిక్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నామని, ఏపీ మోడల్‌ను తెలంగాణ కూడా అనుసరిస్తుండడం మనకు గర్వకారణమన్నారు. ఇప్పటివరకు 2,366 గంజాయి కేసులు నమోదు చేసి, 986 మందిని అరెస్ట్ చేశామన్నారు. అలాగే సైబర్ క్రైమ్స్ కోసం ప్రత్యేక 'వార్ రూమ్' ఏర్పాటు చేస్తున్నామని, రూ. 247 కోట్ల సైబర్ ఫ్రాడ్ మనీని ఫ్రీజ్ చేయడంతో పాటు 8 వేలకు పైగా ఇల్లీగల్ ఆన్‌లైన్ కంటెంట్‌ను తొలగించామని స్పష్టం చేశారు.

## దక్షిణ కోస్తాంధ్ర వరకు విస్తరించిన ద్రోణి

- మొదటి పేజీ తరువాయి

కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వార్షలు కురిసే అవకాశం ఉంది. మిగతా జిల్లాలో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురుస్తాయి. మరోవైపు ఎండ ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. గుండె సంబంధిత వ్యాధులు, మధుమేహం, రక్తపోటు ఉన్నవారు ఎండలో తిరగరాదు' అని సూచించింది.

## నీట్ రీ-ఎగ్జామ్ నేపథ్యంలో టెలిగ్రామ్‌పై తాత్కాలిక నిషేధం

- మొదటి పేజీ తరువాయి

టెలిగ్రామ్ సీఈఓ పావెల్ దురోవ్ స్పందించారు. కొందరు చేసే తప్పులకు భారత్‌లోని 150 మిలియన్ల మంది సాధారణ వినియోగదారులను శిక్షించడం సమంజసం కాదని ఆయన 'ఎక్స్' వేదికగా విమర్శించారు. ఈ నిషేధం వల్ల ఆశించిన ప్రయోజనం ఉండదని, లీకేజీలకు పాల్పడేవారు ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను ఆశ్రయిస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. కాగా, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా గూగుల్ ఇప్పటికే తన ప్లే స్టోర్ నుంచి టెలిగ్రామ్‌ను తొలగించగా, యాపిల్ కూడా త్వరలోనే ఈ దిశగా చర్యలు తీసుకోనుంది. నీట్ పునఃపరీక్ష నేపథ్యంలో కొందరు కేటుగాళ్లు టెలిగ్రామ్ ఛానెల్ల వేదికగా నకిలీ ప్రశ్నపత్రాలు విక్రయిస్తామంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. పాత మెసేజ్‌లను ఎడిట్ చేస్తూ ప్రశ్నాపత్రాలు లీకైనట్లు నకిలీ ఆధారాలను సృష్టిస్తూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మానసిక ఆందోళనకు గురిచేస్తున్నారు. ఈ తరహా మోసాలకు అడ్డుకట్ట వేసేందుకే ప్రభుత్వం ఈ యాప్‌పై తాత్కాలిక ఆంక్షలు విధించింది. అంతేకాకుండా, జూన్ 30 వరకు టెలిగ్రామ్‌లో మెసేజ్ ఎడిటింగ్ ఫీచర్‌ను కూడా నిలిపివేశారు.

## ఏపీ పీఈసెట్ ఫలితాలు విడుదల చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

ఆంధ్రప్రదేశ్‌లో ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీ పీఈసెట్-2026) ఫలితాలు విడుదలయ్యాయి. రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ ఈ ఫలితాలను మంగళవారం ప్రకటించారు. ఈ ఏడాది పీఈసెట్‌లో మొత్తం 89.76 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఆయన తెలిపారు. ఫలితాల వివరాల్లోకి వెళితే, పీఈసెట్-2026 కోసం మొత్తం 4,037 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా, 2,958 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 2,655 మంది అర్హత సాధించారు. అర్హత సాధించిన వారిలో పురుషులు అధికంగా ఉన్నారు. పరీక్షకు హాజరైన పురుషుల్లో 92.91 శాతం (1,993 మంది) ఉత్తీర్ణులు కాగా, మహిళల్లో 81.43 శాతం (662 మంది) ఉత్తీర్ణత సాధించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, ఫిజికల్ ఎడ్యుకేషన్, క్రీడల రంగంలో కెరీర్‌ను ఎంచుకునే దిశగా ముందడుగు వేసిన అభ్యర్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. వారి భవిష్యత్ ప్రయత్నాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అభ్యర్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ cets.apsche.ap.gov.in/PECET/ లో చూసుకోవచ్చు. ర్యాంక్ కార్డులను కూడా ఇదే వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అదనంగా, 'మన మిత్ర' వాట్సాప్ నంబర్ 9552300009 ద్వారా కూడా ఫలితాలను తెలుసుకునే సౌకర్యాన్ని కల్పించారు.

## జులై మూడో వారంలో 'తల్లికి వందనం'.. విద్యాశాఖ అధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష

- మొదటి పేజీ తరువాయి

పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లులకు ఆర్థిక సాయం అందించే 'తల్లికి వందనం' పథకాన్ని జులై మూడో వారంలో అమలు చేసేందుకు సిద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. దీంతో పాటు, పాఠశాల విద్య నుంచి ఉన్నత విద్య వరకు పలు కీలక అంశాలపై మంత్రి దిశానిర్దేశం చేశారు.

ఉండవల్లిలోని తన నివాసంలో పాఠశాల, ఉన్నత విద్యాశాఖల అధికారులతో మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. 'తల్లికి వందనం' పథకం అమలుపై ప్రధానంగా చర్చించారు. తల్లుల ఆధార్ వెరిఫికేషన్ ప్రక్రియ దాదాపుగా పూర్తయిందని, జులై మూడో వారంలో పథకాన్ని అమలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు మంత్రికి వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని లోకేశ్ స్పష్టం చేశారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు జూన్ 29న 'షైనింగ్ స్టార్స్' కార్యక్రమం, తల్లిదండ్రులను భాగస్వాములను చేసేందుకు జులై మూడో వారంలో 'మెగా పీటీఎం' నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. మిగులు ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియపైనా చర్చించారు. పాఠశాల విద్యపై సమీక్ష అనంతరం, ఉన్నత విద్యారంగంపై మంత్రి లోకేశ్ దృష్టి సారించారు. రాష్ట్రంలో నిర్వహించే ఎప్‌సెట్, పాలిసెట్, ఆర్‌సెట్ వంటి 12 రకాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష (సెట్)ల నిర్వహణలో ఎలాంటి జాప్యం జరగకూడదని గట్టిగా ఆదేశించారు. సాధ్యమైనంత త్వరగా నోటిఫికేషన్లు విడుదల చేసి, నిర్ణీత గడువులోగా అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. జాతీయ స్థాయి పరీక్షలు, పొరుగు రాష్ట్రాల సెట్ల తేదీలను దృష్టిలో ఉంచుకుని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా షెడ్యూల్ ఖరారు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 254 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో 1.88 లక్షల ఇంజనీరింగ్ సీట్ల భర్తీకి ఎప్‌సెట్ నోటిఫికేషన్ సిద్ధంగా ఉందని అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల్లో సీట్ల పెంపును పరిశీలించాలని, ముఖ్యంగా డిమాండ్ ఉన్న మెకానికల్, సివిల్ బ్రాంచ్ లపై దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్రానికి ప్రపంచస్థాయి విద్యాసంస్థలను తీసుకురావడం ద్వారా ఉన్నత విద్యా ప్రమాణాలను పెంచాలని మంత్రి ఆకాంక్షించారు. థాపర్ ఇనిస్టిట్యూట్, జేమ్స్ కుక్ యూనివర్సిటీ, మెల్ బోర్న్ యూనివర్సిటీ వంటి ప్రతిష్ఠాత్మక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేసేందుకు చూపుతున్న ఆసక్తిపై చర్చించారు. ముఖ్యంగా, జీఎంఆర్ మాన్సాస్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని లోకేష్ ఆదేశించారు.

ఇదే సమయంలో, రాష్ట్రంలో ఎన్‌సీసీ కార్యకలాపాలను సమన్వయం చేసేందుకు ప్రత్యేక 'ఎన్‌సీసీ స్టేట్ డైరెక్టరేట్'ను మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయంతో ఏపీ యువతకు సైనిక శిక్షణలో మరిన్ని అవకాశాలు లభిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి జె. శ్యామలరావు, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ తమీమ్ అన్సారియా, ఉన్నతవిద్యా కమిషనర్ నారాయణ్ భరత్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల దోపిడీ... భగ్గుమన్న ఏబీవీపీ.. హైదరాబాద్‌లో ఉద్రిక్తత, పలువురి అరెస్ట్

- మొదటి పేజీ తరువాయి

ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. పాఠశాల విద్యాశాఖ కమిషనరేట్ కార్యాలయం ముట్టడికి యత్నించిన పలువురు ఏబీవీపీ కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే, ఏబీవీపీ జాతీయ కార్యదర్శి శ్రావణ్ బి. రాజ్ నేతృత్వంలో విద్యార్థి సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సైఫాబాద్‌లోని కమిషనరేట్ కార్యాలయానికి చేరుకున్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ క్రమంలో కార్యాలయంలోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. అనంతరం పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకుని సమీప పోలీస్ స్టేషన్లకు తరలించారు.

ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని నియంత్రించేందుకు తక్షణమే 'ఫీజుల నియంత్రణ చట్టం' తీసుకురావాలని ఏబీవీపీ చాలాకాలంగా డిమాండ్ చేస్తోంది. ప్రభుత్వ ఆదేశాలు, హామీలు ఉన్నప్పటికీ, 2026-27 విద్యా సంవత్సరానికి హైదరాబాద్‌లోని అనేక పాఠశాలలు 20 నుంచి 50 శాతం వరకు ఫీజులు పెంచేశాయని విద్యార్థి సంఘం నాయకులు ఆరోపించారు. దీనికి తోడు పుస్తకాలు, యూనిఫామ్‌ల పేరుతో వేల రూపాయలు అదనంగా వసూలు చేస్తూ తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని వారు మండిపడ్డారు.

ఈ ఏడాది ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫీజుల నియంత్రణకు కఠిన నిబంధనలు రూపొందించాలని అధికారులను ఆదేశించినప్పటికీ, ఇంతవరకు సమగ్ర చట్టం కార్యరూపం దాల్చలేదు. ప్రభుత్వ జాప్యాన్ని ఆసరాగా చేసుకుని యాజమాన్యాలు ఫీజుల భారం మోపుతున్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పటిష్ఠమైన చట్టాన్ని అమలు చేయాలని తల్లిదండ్రుల సంఘాలు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## ఫ్రాన్స్‌లో జీ7 సదస్సు.. కరచాలనం చేసుకున్న మోదీ, ట్రంప్

- మొదటి పేజీ తరువాయి

వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరస్పరం కరచాలనం చేసుకుని, ప్రత్యేకంగా చర్చించుకోవడం విశేషం. ఈ సదస్సులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, రష్యా చమురుపై త్వరలోనే అమెరికా మళ్లీ ఆంక్షలు విధించే అవకాశం ఉందని సంచలన ప్రకటన చేశారు. ఇరాన్‌తో ఇటీవలే కుదిరిన ఒప్పందం కారణంగా హర్మూజ్ జలసంధి గుండా చమురు సరఫరా సులభతరమైందని, ఇది రష్యాపై కఠిన చర్యలు తీసుకునేందుకు వీలు కల్పిస్తుందని ఆయన వివరించారు. ఉక్రెయిన్‌పై దాడి నేపథ్యంలో మాస్కోపై ఆర్థిక ఒత్తిడిని మరింత పెంచేందుకు జీ7 దేశాలు కొత్త మార్గాలను అన్వేషిస్తున్న తరుణంలో ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. సాధారణంగా జీ7 సభ్య దేశాలు, తాము ఆహ్వానించిన ఇతర దేశాల అధినేతలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులతో కలిసి ఈ ఔట్‌రీచ్ సెషన్‌ను నిర్వహిస్తాయి. ప్రపంచం ఎదుర్కొంటున్న కీలక ఆర్థిక, రాజకీయ సవాళ్లపై విస్తృతంగా చర్చించి, సరైన పరిష్కార మార్గాలను కనుగొనడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశం.

## కేంద్ర జలశక్తి మంత్రితో పవన్ భేటీ.. 'సూరత్ నమూనా'పై కీలక చర్చ!

- మొదటి పేజీ తరువాయి

నదుల పరిరక్షణ, జల్ జీవన్ మిషన్ అమలు వంటి కీలక అంశాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. ఏపీలోని కొన్ని ప్రాంతాల్లో ఇంకా నీటి కొరత తీరలేదని పవన్ కల్యాణ్ కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు స్థిరమైన తాగునీటి సరఫరా అందించడానికి గుజరాత్‌లోని 'సూరత్ నమూనా'ను అధ్యయనం చేయాలని అధికారులకు పవన్ సూచించారు. సూరత్‌లో పారిశ్రామిక వ్యర్థ జలాలను శుద్ధి చేసి మళ్లీ ఎలా విజయవంతంగా వినియోగిస్తున్నారో, అదే విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేసే అవకాశాలను పరిశీలించాలని అన్నారు.

గోదావరి పుష్కరాలు సమీపిస్తున్న నేపథ్యంలో నదీ జలాల స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పవన్ స్పష్టం చేశారు. పారిశ్రామిక కాలుష్యం వల్ల ఏపీలోని నదులు, జలవనరులు దారుణంగా దెబ్బతింటున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమలు వదిలే వ్యర్థాల వల్ల నదులు కలుషితం కాకుండా 'జీరో లిక్విడ్ డిశ్చార్జ్' విధానాన్ని కఠినంగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ వైఖరిపై బండి సంజయ్ నిప్పులు.. తెలంగాణకు రూ. 10 లక్షల కోట్లు కేటాయించామని వెల్లడి

- మొదటి పేజీ తరువాయి

కట్టుబడి ఉంటుందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లా మానకొండూరులో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోకి అక్రమంగా చొరబడిన వలసదారుల గురించి కాంగ్రెస్ ఎందుకు మౌనంగా ఉందో సమాధానం చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. అక్రమ వలసదారులతో ఇక్కడి ముస్లిం సమాజాన్ని పోల్చడం ద్వారా కాంగ్రెస్ వారిని అవమానిస్తోందని, తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గత పన్నెండేళ్లలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కోసం కేంద్రం ఏకంగా రూ. 10 లక్షల కోట్లు కేటాయించిందని వెల్లడించారు. హైదరాబాద్, వరంగల్, ఖమ్మం కార్పొరేషన్ల అభివృద్ధికి వేల కోట్లు ఇచ్చామన్నారు. రాష్ట్రం వేగంగా దూసుకుపోవాలంటే 'డబుల్ ఇంజన్ సర్కార్' రావాలని, ఈసారి ఒక్క అవకాశం బీజేపీకి ఇవ్వాలని ప్రజలను కోరారు. మావోయిస్టుల గురించి మాట్లాడుతూ... సమాజంలో తుపాకీ సంస్కృతి, మారణహోమంతో సాధించేది ఏమీ లేదన్నారు. ఏమీ తెలియని మైనర్ పిల్లల చేత తుపాకులు పట్టించడం అత్యంత దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే చాలామంది మావోలు లొంగిపోయారని, ఇంకా ఆ ఆలోచనల్లో ఉన్నవారు భవిష్యత్తు కోసం మారాలని పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యే ముత్తుముల ఆదేశాలతో శంకరుని చెరువు సప్లై ఛానల్ కు మరమ్మత్తులు

**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 16**

రైతన్నల సంక్షేమమే లక్ష్యంగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముందు చూపుతో రాచర్ల మండలంలోని గుడిమెట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని రైతాంగానికి మేలు చేకూర్చాలనే సంకల్పంతో గుడిమెట్ట లోని శంకరుని చెరువు సప్లై ఛానల్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో వెనువెంటనే రంగంలోకి దిగిన అధికారులు శంకరుని చెరువు సప్లై ఛానల్ మరమ్మత్తు పనులను యుద్ధప్రాతిపదికన నిర్వహిస్తున్నారు. ఈ సప్లై ఛానల్ పనులు పూర్తి అయితే ఆయకట్టు కింద ఉన్నటువంటి 402.77 ఎకరాల వ్యవసాయ భూములకు రైతులకు ఎంతో మేలు కలగనుంది. తమ సాగునీటి కష్టాలను తీరుస్తూ, పంట పొలాలకు నీరందించేందుకు ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యే కు ఆయకట్టు ప్రాంత



రైతులు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పెన్ పవర్

MARKAPURAM మార్కాపురం

## మార్కాపురం - ప్రకాశం

# ప్రజా సంక్షేమం అభివృద్దే కూటమి లక్ష్యం

**- మంత్రి గొట్టిపాటి రవికుమార్**





**పెన్ పవర్, సంతమాగులూరు, జూన్ 16**

ప్రజా సమస్యలను స్వయంగా పరిష్కరించి సంక్షేమం, మరియు అభివృద్ధి ఫలాలను ప్రతి ఇంటికీ చేరవేయడమే కూటమి ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. సంతమాగులూరు మండలం పుట్టావారిపాలెంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలను నవ్వుతూ పలకరిస్తూ వారి సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను స్వీకరించారు.

**అర్జీలపై సంబంధిత అధికారులతో చర్చ**

అనంతరం సంబంధిత శాఖల అధికారులతో అర్జీల వినతి పత్రాలు గురించి సమావేశం నిర్వహించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్, ప్రజల నుంచి అందిన అర్జీలను పరిశీలించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి అలసట లేకుండా అన్ని సమస్యలు ఆయా శాఖలు ఐక్యంగా పనిచేయాలని సూచించారు.

**ఇది ప్రజా ప్రభుత్వం అందరికీ చేరువలో మన ప్రభుత్వం..:** గ్రామీణ ప్రాంత ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు చేరేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంతోషంగా జీవించేలా ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఈ సేవలను ఇంకా మరింత పటిష్టం చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ తేలప్రోలు రమేష్, మండల నాయకులు చింతా రామారావు, వాసిరెడ్డి, మక్కెన జగదీష్, పలువురు పాల్గొన్నారు.

# వెలిగొండ నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ పరిహారం

*అదనపు బడ్జెట్ లో 905 కేటాయించిన చంద్రబాబు*

*నల్లమలసాగర్ నింపడమే లక్ష్యంగా వెలిగొండ పనులు.*

*టన్నెల్స్ లో లైనింగ్, టిబిఎం తొలగింపు ముమ్మరం.*

*క్షేత్రస్దాయిలో పనులు పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు*








**పెద్ద దోర్నాల పెన్ పవర్ జూన్ 16**

ఈనెలలో సిఎం చంద్రబాబు చేతుల మీదుగా వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ పరిహారం అందిస్తాం అని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. నల్లమలసాగర్ రిజర్వాయర్ లో నీళ్ళు నింపడానికి నిర్వాసితుల పునరావాసానికి అదనపు బడ్జెట్ లో 905 కోట్లు కేటాయించాం అని స్పష్టం చేశారు. మంగళవారం అధికారులతో కలసి దోర్నాల లో వెలిగొండ ప్రాజెక్టు జంట సొరంగాల్లోకి వెళ్ళి టన్నెల్ లైనింగ్, టన్నెల్ బోరింగ్ మెషిన్ తొలగింపు పనులను క్షేత్ర స్దాయిలో పరిశీలించారు. పూల సుబ్బయ్యవెలిగొండ ప్రాజెక్టు లో హెడ్ రెగ్యులేటర్ల రిటైనింగ్ వాల్, వింగ్స్, రిటర్న్స్ పనులు పూర్తి చేశాం అని తెలిపిన మంత్రి నిమ్మల కొల్లంవాగు నుండి 1 టిఎంసి నీరు టన్నెల్స్ లోకి చేరేలా 1.80లక్షల క్యూబిక్ మీటర్ల కు గానూ, ఇప్పటికి 58 వేల క్యూబిక్ మీటర్ల మక్ తొలగించాం అని, అదేవిధంగా టన్నెల్-1 లో నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న 1. 20 లక్షల క్యూబిక్ మీటర్ల మక్ తొలగింపు పనులలో ఇప్పటికి 40 వేల క్యూబిక్ మీటర్లు తొలగించాం అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 20 నెలలో టన్నెల్-2లో 7 కి.మీ లైనింగ్ కి గానూ, 5.5 కి.మీ లైనింగ్ పనులు పూర్తి చేశాం అని, మిగిలిన 1.5 కి.మీ లైనింగ్, జూలై చివరి నాటికి పూర్తి చేసేలా పనులు జరుగుతున్నాయి స్పష్టం చేశారు. 5 ఏళ్ళ వైసిపి పాలనలో హైకోర్టు ఆదేశాలతో టన్నెల్-2 లో చిక్కుకుపోయిన టన్నెల్ బోరింగ్ మెషిన్ వెలికితీత పనులు చేపట్టి, మొత్తం 7 కంపార్ట్మెంట్ లలో ఇప్పటికి 3 కంపార్ట్ మెంట్లు బయటకు తీసుకొచ్చాం అని టన్నెల్ బోరింగ్ మెషిన్ లో క్లిష్టమైన హెడ్ ను అక్కికక్కడే టన్నెల్ లోనే పూడ్చిపెట్టడానికి అవకాశాలు పరిశీలిస్తున్నాం అని పేర్కొన్నారు. ఫీడర్ కెనాల్ లో 5.3 కి.మీ రిటైనింగ్ వాల్ పనులు, జనవరిలో ప్రారంభించి నేటికి 5 నెలల్లో పూర్తి చేశాం అని తెలిపిన మంత్రి నిమ్మల, నత్తనడకన సాగుతున్న 21 కి.మీ లైనింగ్ పనులు వేగవంతం చేయాలని అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులను ఆదేశించారు. మొంధా తుఫాన్ కారణంగా ఫీడర్ కెనాల్ లో పడిన భారీ గండికి సిసి వాల్ నిర్మించి పూర్తి చేయబోతున్నాం అని అన్నారు. తీగలేరు, ఈస్టర్న్ మెయిన్ కెనాల్స్ తో పాటు పర్మనెంట్ డైవర్షన్ రోడ్డు పనులు సైతం జూన్ నెలాఖరు నాటికి పూర్తికానున్నాయి అని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం, సీజన్ మొదలయ్యే నాటికి నల్లమలసాగర్ రిజర్వాయర్ నింపేలా పనులు జరుగుతున్నాయి అని తెలిపారు. వైసీపీ నాయకులు వెలిగొండ కు బడ్జెట్ లో నిధులు కేటాయుంచడం లేదు అంటూనే వెనుకబడిన ప్రకాశం జిల్లా ప్రజలకు తమ గొడ్డలి పార్టీ నాయకుడు చేసిన మోసాన్ని ఒప్పుకున్నారని అన్నారు. 5ఏళ్లలో నిర్వాసితులకు ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా వారిని ఇబ్బంది పెట్టారని, కూటమి ప్రభుత్వం అదనపు బడ్జెట్ లో నిధులు కేటాయించి వారికి అండగా నిలబడ్డామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత, జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, యర్రగొండపాలెం టిడిపి నియోజకవర్గం ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు, జలవనరుల శాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, వెలిగొండ ప్రాజెక్ట్ సీఈ రమేష్ బాబు, ఎస్.ఈ అబూతలేం, మరియు ఇతర ఉన్నతాధికారులు, ఏజెన్సీల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ షేక్ మాబు బట్టు సుధాకర్ రెడ్డి ఏరువా మల్లికార్జునెడ్డి దొడ్డ శేషాద్రి చంటి ప్రతినిధులు పాల్గొన్నారు.

## పటిష్టంగా నీట్ మెడికల్ ఎంట్రన్స్ పరీక్షా

**- జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి**

**- పరీక్షా కేంద్రాలను సందర్శన**




**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 16**

నీట్ మెడికల్ ఎంట్రన్స్ పరీక్షా నిర్వహణ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, అధికారులను ఆదేశించారు. ఈ నెల 21వ తేదీన ఒంగోలు నగరంలో నీట్ మెడికల్ ఎంట్రన్స్ పరీక్ష జరగనున్న నేపథ్యంలో మంగళవారం జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి ఒంగోలు నగరంలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి చేపట్టవలసిన ముందస్తు ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 21వ తేదీన ఒంగోలు నగరంలో నీట్ మెడికల్ ఎంట్రన్స్ పరీక్ష మొత్తం ఆరు కేంద్రాల్లో, పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం, డిఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, డిఎ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, పిఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయం, డిఆర్ఆర్ఎం మునిసిపల్ హై స్కూల్, పివిఆర్ మున్సిపల్ కార్పోరేషన్ బాలుర హై స్కూల్ నందు జరగనున్నట్లు తెలిపారు. జాయింట్ కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి మధురి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారంలో ప్రజా సంతృప్తి స్థాయి పెరగాలి

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్**





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 16**

భూ సమస్యల పరిష్కారంలో ప్రజా సంతృప్తి స్థాయి పెరిగేలా ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్, జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి సాయిప్రసాద్, రాష్ట్ర భూ పరిపాలనా శాఖ ముఖ్య కమిషనర్ జి. జయలక్ష్మి తో కలిసి రాష్ట్రంలో 22ఏ భూ సమస్యల పరిష్కారం,రీ సర్వే, రెవెన్యూ సమస్యలపై పిజిఆర్ఎస్ లో అర్జీల పరిష్కారం, సీజనల్ కండిషన్స్(ప్రకృతి వ్యవసాయ పద్ధతి, వాతావరణ మార్పుల నుంచి పంటలను కాపాడటానికి ) నీట్ పరీక్షలు, చేపట్టవలసిన చర్యలు తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్నీ జిల్లాల కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారంలో ప్రజా సంతృప్తి పెరిగేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. 22ఏ భూ సమస్యల పరిష్కారంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఏదైనా భూ సమస్యపై అర్జీ వచ్చినప్పుడు, సంబంధిత తహసిల్దార్ కచ్చితంగా క్షేత్ర స్థాయిలో పరిశీలన చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దేశించిన గడువు లోపు రీ సర్వే ప్రక్రియ పూర్తి చేయాల్సిందిగా సూచిస్తూ అందుకనుగుణంగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. 'ఎల్ నినో' ప్రభావంతో సాధారణం కంటే తక్కువ వర్షపాతం (సుమారు 50 శాతం వరకు లోటు) నమోదయ్యే అవకాశం ఉన్నందున, 'ఎల్ నినో' ప్రభావం వ్యవసాయ రంగంపై పడకుండా క్షేత్ర స్థాయిలో ఇప్పటి నుండే ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోతహించేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఒంగోలు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పాల్గొని, జిల్లాలో 22ఏ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి వివరించడం జరిగింది. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి మాధురి, జిల్లా వ్యవసాయ శాఖ జెడి శ్రీనివాస రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర రావు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ బాషా, కలెక్టరేట్ రెవెన్యూ సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి

**కలెక్టర్‌కు ఏపీయూడబ్ల్యూజే వినతి**



**మార్కాపురం పెన్ పవర్ జూన్16**

జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు విద్యా ఫీజుల్లో రాయితీ కల్పించాలని కోరుతూ ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీతను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే నాయకులు మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్టుల ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నాయని పేర్కొన్నారు. తక్కువ వేతనాలతో కుటుంబాలను పోషిస్తూ పిల్లల చదువులను కొనసాగించడం భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న విద్యా ఖర్చులు జర్నలిస్టులకు మరింత భారం అవుతున్నాయని తెలిపారు. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు కనీసం 50 శాతం ఫీజు రాయితీ కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన ఉత్తర్వులు జారీ చేయాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు ఎన్.వి. రమణ, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు మూల అల్లూరి రెడ్డి, సహాయ కార్యదర్శి బంక శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి డి. బాబీ, యూనియన్ నాయకులు షేక్ అన్ను,రఫీ,వెంకట్ పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మాచవరం బీసీ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారం

**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 16**

ప్రకాశం జిల్లా నాగులప్పలపాడు మండలం మాచవరం గ్రామంలోని బీసీ కాలనీలో మోటార్లు చెడిపోవడంతో గత పది రోజులుగా తాగునీటి సమస్య నెలకొని ఉంది. స్థానిక ప్రజలు జిల్లా పంచాయతీ అధికారి ఎం వెంకటేశ్వర రావు దృష్టికి సమస్యను తీసుకు రావడంతో, గ్రామాన్ని స్వయంగా సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. సమస్య తీవ్రతను గుర్తించిన జిల్లా పంచాయతీ అధికారి వెంటనే చర్యలు చేపట్టి, చెడిపోయిన మోటార్లను మరమ్మతులు చేయించి తాగునీటి సరఫరా పునరుద్ధరించేలా చర్యలు తీసుకున్నారు. ఇంకా మరమ్మతులు





అవసరమైన బోర్లను సాయంత్రంలోగా రిపేర్ పనులు పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి నీటి ఇబ్బంది లేకుండా తాగునీరు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సిపిడబ్ల్యుఎస్ ద్వారా సరఫరా అయ్యే నీరు బీసీ కాలనీ వరకు సక్రమంగా చేరడం లేదని జిల్లా పంచాయతీ అధికారికి తెలియజేశారు. దీనిపై స్పందించిన ఆయన సమస్యను పరిశీలించి బీసీ కాలనీకి కూడా నిరంతరాయంగా తాగునీరు అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆశాజ్యోతి, పంచాయతీ అభివృద్ధి అధికారి, సచివాల సిబ్బంది,. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గిద్దలూరు మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికులకు సామర్థ్య వృద్ధి, నైపుణ్యాభివృద్ధి శిక్షణ

**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 16**

గిద్దలూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ సహకారంతో, నాలెడ్జ్ పార్ట్నర్‌గా ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో మంగళవారం పారిశుధ్య కార్మికులకు సామర్థ్య వృద్ధి , నైపుణ్యాభివృద్ధి ,శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ ఈ.వి. రమణ బాబు హాజరై మాట్లాడుతూ, పారిశుధ్య కార్మికులు పట్టణ పరిశుభ్రతలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. వారి ఆరోగ్య భద్రత, పని నైపుణ్యాల పెంపు, ఆధునిక పారిశుధ్య పద్ధతులపై అవగాహన పెంచడం ద్వారా మరింత సమర్థవంతమైన సేవలు అందించగలరని తెలిపారు. స్వచ్ఛత లక్ష్యాల సాధనలో ప్రతి పారిశుధ్య కార్మికుడి పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ దత్తం కోటేశ్వరరావు పారిశుధ్య నిర్వహణలో అనుసరించాల్సిన ఉత్తమ పద్ధతులు, వ్యక్తిగత రక్షణ పరికరాల వినియోగం, వ్యర్థాల నిర్వహణ, భద్రతా ప్రమాణాలు , ఉద్యోగ నైపుణ్యాల అభివృద్ధి అంశాలపై సమగ్రంగా శిక్షణ అందించారు. శిక్షణ కార్యక్రమం నిర్వహణలో బృంద సభ్యులు నిఖిల్, విశ్వనాథ్ , మల్లికార్జున పాల్గొని వివిధ అంశాలపై కార్మికులకు



అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న పారిశుధ్య కార్మికులు శిక్షణ ద్వారా తమ పనితీరు మెరుగుపరుచుకునేందుకు ఉపయోగపడే విలువైన సమాచారం అందిందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం ద్వారా పారిశుధ్య కార్మికుల సామర్థ్యాన్ని పెంపొందించి, గిద్దలూరు పట్టణాన్ని మరింత పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం అని అధికారులు తెలిపారు.



# ఈ నెల 21న గుండవరపు సుబ్బారావు రచనలు గ్రంథావిష్కరణ



**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు జూన్ 16**

ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ప్రచురించిన అభ్యుదయ కవి, ఎన్నో సినిమాలకు చైతన్య గీతాలను రచించిన గుండవరపు సుబ్బారావు సర్వ రచనల సంకలనం 'గుండవరపు సుబ్బారావు రచనలు' అనే పుస్తకాన్ని నాగభైరవ సాహిత్యపీఠం ఆధ్వర్యంలో ఆవిష్కరిస్తారని పీఠం అధ్యక్షులు కళారత్న డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం సంతపేటలోని రంగాభవన్ లో ఈనెల 21వ తేదీ ఆదివారం సాయంత్రం 5 గంటలకు నాగభైరవ ఆదినారాయణ అధ్యక్షతన జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అన్న నల్లూరి వెంకటేశ్వర్లు, డాక్టర్ గుండవరపు రాఘవ, ఈదర హరిబాబు, మండవ మురళీకృష్ణ, డా.నూనె అంకమ్మరావు అతిథులుగా పాల్గొంటారని, తేళ్ళ అరుణ పుస్తక సమీక్ష చేస్తారని, సుబ్బారావు రచించిన గీతాలను నూకతోటి శరత్ ఆలపిస్తారని, 5 గంటలనుండి శ్రీబాలకోటయ్య నిర్వహణలో చందూ డ్యాన్స్ అకాడమీ బాలికలు నాట్య ప్రదర్శనలు ఉంటాయని వారు తెలిపారు. పట్టణంలోనికవులు, రచయితలు,సాహితీవేత్తలు, సాహిత్యాభిమానులు పాల్గొని సభను విజయవంతం చేయాలని వారు కోరారు.

# నేడే జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం

## ప్రధమకార్యవర్గ సమావేశం

**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 16**



మార్కాపురం జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రధమకార్యవర్గ సమావేశం 17న బుధవారంఉదయం 10 గంటలకు మార్కాపురం విశ్రాంత ఉద్యోగుల సంఘం లో సమావేశం జరుగును. ఈ సమావేశమునకు జిల్లా కమిటీ సభ్యులు , అన్ని యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు హాజరు కావాలని జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు రవీంద్రనాథ్ రెడ్డి,బి.పి. రామిరెడ్డి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ఈ నెల19 న బైక్ ర్యాలీ జయప్రదం చేయాలి

## ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 16**

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జూన్ 19న గిద్దలూరు పట్టణంలో నిర్వహించనున్న విజయోత్సవ బైక్ ర్యాలీ ఏర్పాట్లపై ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పట్టణంలో నిర్వహించు విజయోత్సవ బైక్ ర్యాలీని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బైక్ ర్యాలీలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బైక్ ర్యాలీ నిర్వహణ, మార్గాలు, ట్రాఫిక్ భద్రతా ఏర్పాట్లు, ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలపై నాయకులకు దిశానిర్దేశం చేస్తూ సమన్వయంతో పనిచేసి విజయోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు ఈ సమీక్ష సమావేశంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా ఎరువులు పంపిణీ గురించి అవగాహన కార్యక్రమ



**త్రిపురాంతకం పెన్ పవర్ జూన్ 16**

త్రిపురాంతకం మండలంలో వ్యవసాయ కార్యాలయంలో రైతు సేవ కేంద్ర సిబ్బంది మరియు ఎరువుల డీలర్స్ తో ఏపీఎఎంఎస్ ద్వారా యూరియా మరియు డిఏపి పంపిణీ గురించి సహాయ వ్యవసాయ సంచాలకులు ఈ.వెంకట రమణ , యర్రగొండపాలెం, వ్యవసాయ సహాయ సంచాలకులు వారి అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగినది. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా సహాయ వ్యవసాయ సంచాలకులు ఈ. వెంకట రమణ మాట్లాడుతూ ఖరీఫ్ 2026 సీజన్ సంబంధించి యూరియా మరియు డిఏపి ఏఐఎంఎస్ యాప్ ద్వారా మాత్రమే పంపిణీ చేయవలెనని దాని యొక్క విధివిధానాలను రైతు సేవ కేంద్రం సిబ్బందికి మరియు ఎరువులు డీలర్స్ కి శిక్షణ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా రైతులు ఎవరు ఈ విధానం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేసి ఉన్నారు. ముందుగా రైతు సేవ కేంద్ర సిబ్బంది గత సీజన్లో రైతులేసిన పంటలను ఏ పి ఏ ఐ ఎం ఎస్ యాప్ లో వెరిఫికేషన్ కంప్లీట్ చేసి తరువాత డీలర్లను అనుసంధానం చేయడం ద్వారా రైతులు వారికి కావాల్సిన యూరియా మరియు డి ఏ పి రైతులు ఎక్కడైనా తీసుకోవచ్చు. ఈ విధానంలో రైతుకు మూడు విడతలుగా యూరియా మరియు డిఏపి ఇచ్చే విధంగా ఉంటుంది ఈ విధానంలో రైతు యొక్క పొలం సంబంధించిన వివరాలు కనిపించని ఎడల రైతు సేవ కేంద్రంలోని సిబ్బందిని సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవచ్చు. అదేవిధంగా ఆన్లైన్ లో లేని పొలాలకు సంబంధించి వివరాలను మండల వ్యవసాయ అధికారి ద్వారా నమో చేసుకోవచ్చు. రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు ఎరువుల డీలర్స్ ఏపీ ఏఎంఎస్ యాప్ ద్వారానే యూరియా మరియు డిఏపి పంపిణీ చేయగలరని ఈ విధానంలో కాకుండా వేరే విధంగా పంపిణీ చేసినట్లయితే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేసి ఉన్నారు. ఈ విధానం వల్ల రైతులు ఎవరు అపోహలు చెందవద్దు అని సకాలంలో యూరియా మరియు డిఏపి పక్కదారి పట్టకుండా ఉంటుందని అదేవిధంగా రైతులకు సకాలంలో యూరియా మరియు డిఏపి అందుతుందని తెలియజేసి ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బడే. సంఘామేశ్వర రెడ్డి రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు ఎరువుల షాపుల డీలర్స్ పాల్గొన్నారు.

# 30 శాతం మధ్యంతర భృతి చెల్లించాలి

## ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్




**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 16**

పెరుగుతున్న ధరలు, జీవన వ్యయం నేపథ్యంలో తక్షణం 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని ఏపీటీఎఫ్ మార్కాపురం జిల్లా అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సి యస్ పురం లో మంగళవారం జరిగిన ఏపీటీఎఫ్ మండల కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఐ ఆర్ ప్రకటించి, పి ఆర్ సి ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో పనిచేసిన బత్తుల రవీంద్ర సర్వీసు రిజిస్టర్ తప్పుగా రాసిన ఉపాధ్యాయులపై చర్యలు చేపట్టాలని ఆయన యంఈఓ ను డిమాండ్ చేశారు. సమావేశానికి అధ్యక్షత వహించిన మండల శాఖ అధ్యక్షులు తోట శ్రీనివాసులు మాట్లాడుతూ ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయించాలని, అనేక సంవత్సరాలుగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ సేవలు చేస్తున్న ఉపాధ్యాయులపై అదనపు పరీక్షల భారం మోపడం సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి జె ఎస్ ఆనంద్ బాబు మాట్లాడుతూ 2022 నుండి పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలు సరెండర్ లీవు బకాయిలు చెల్లించాలని,పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు తక్షణమే నియామకాలు చేపట్టాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా కార్యదర్శి జి రామక్రిష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మీడియం కొనసాగించాలని, హై స్కూల్‌ల నుంచి ప్రాథమిక తరగతులను విడదీయాలని, సిపిఎస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని, 2003 డీఎస్సీ వారికి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ లలో పనిచేస్తున్న వారికి ఎంటిఎస్ విధానాన్ని వర్తింపజేయాలని, ఎంటిఎస్ టీచర్లందరిని రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు 6 సంవత్సరాలు గా పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశం లో పాల్గొన్న పలువురు నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయులపై యాప్ ల భారాన్ని తగ్గించాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు రెండు పోస్టులు కేటాయించాలని, ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించాలని, ప్రతి ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయుల పోస్ట్ మంజూరు చేయాలని, నెలవారీ పదోన్నతుల ప్రక్రియను చేపట్టాలని, 50 సంవత్సరాలు నిండిన ఉపాధ్యాయులకు డిపార్ట్మెంట్ టెస్టు నుండి మినహాయింపు ఇవ్వాలని, ఎంఈఓ ల బదిలీలు వెంటనే చేపట్టాలని, 2025లో బదిలీ అయిన ఉపాధ్యాయులందరినీ వెంటనే రిలీవ్ చేయాలని ఈ సమావేశం లో డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో మండల నాయకులు ఒంగోలు వెంకటేశ్వర్లు, యస్ యం షరీఫ్, డి సుబ్బరాయుడు డి పున్నమ్మ, సి హెచ్ సునీతా దేవి, ఏ సాయి కుమార్, గండి సురేష్, బి చిన్న నారాయణ, చంద్ర శేఖర్, ఇండ్ల ప్రసాద్, వహీద్, ఎలికా శ్రీనివాసులు, హమ్మద్, జి రవీంద్ర, యం మధుబాబు, రహమత్ బాషా, యన్ వి నారాయణ, ముప్పాళ్ల ప్రసాద్, గాంధీ, ఆదాంషా, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీలో సత్తాచాటిన వీరేపల్లి మోడల్ స్కూల్ విద్యార్థినులు

**ఉలవపాడు, పెన్ పవర్, జూన్ 16:**

ఉలవపాడు మండలం వీరేపల్లి గ్రామ పంచాయితీలో ఉన్న ఏపి మోడల్ స్కూల్ విద్యార్థినులు ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించడం జరిగినదని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలిపారు. తాటితోటి సాయి లక్ష్మీ జస్వంతి ఆర్.కె వ్యాలీ ఐఐఐటీ క్యాంపస్ లో, మల్లవరపు లక్ష్మీ సాహితీ ఒంగోలు ఐఐఐటీ క్యాంపస్ లో సీట్లు సాధించడం జరిగినదని అన్నారు. వీరు ఇటీవల జరిగిన 10వ తరగతి పరీక్షల్లో అత్యున్నత ప్రతిభ కనబర్చారు. ఇప్పుడు ఉజ్వల భవిష్యత్తు దిశగా ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశం ద్వారా మరో అడుగు ముందుకు వేశారు. వీరి ఇరువురికి పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యాకమిటీ చైర్మన్ తాటితోటి ప్రభాకర్ రావు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు. పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ టి.ప్రభాకరరావు మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు నడిపించిన ఉపాధ్యాయులకు, ప్రతి అడుగులో వారిని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు ఈ సందర్భంగా





ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నాను. మరింత ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని కోరుకుంటూ అందరికీ మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు.

# విజయోత్సవ సభ విజయవంతం చేయాలి

## సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 16**

గిద్దలూరు నియోజకవర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో బుధవారం జరగనున్న జిల్లా స్థాయి 2 సంవత్సరాల విజయోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ, మార్కాపురం పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో నిర్వహించనున్న సభ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి నియోజకవర్గ స్థాయి ప్రముఖులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ రెండేళ్ల పాలనలో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు విస్తృతంగా వివరించాల్సిన అవసరం ఉందన్నారు.బుధవారం నిర్వహించే విజయోత్సవ సభకు నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సభ నిర్వహణ, రవాణా, ప్రజల భాగస్వామ్యం, ఇతర ఏర్పాట్లపై నాయకులకు దిశానిర్దేశం చేస్తూ ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గ స్థాయి ప్రముఖులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో వివరాలు నమోదు చేసుకున్న ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 16**

గిద్దలూరు పట్టణంలోని ఎమ్మెల్యే నివాసానికి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (సర్ )లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని ఓటరు నమోదు, సవరణ ప్రక్రియకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు, ఇతర వివరాలలో ఏవైనా మార్పులు ఉంటే సకాలంలో సవరించుకోవాలని తెలిపారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో బి ఎల్ ఏ ఉల్లాపు బాల చెన్నయ్య , బి ఎల్ ఓ మల్లెల మౌనిక, అడ్మిన్ శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 16**

11 కెవి బృందావన నగర్ ఫీడర్ మరమ్మత్తుల కారణముగా బుధవారం ఉదయం 7 గంటల నుండి 12.00 గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయము ఉంటుందని ఒంగోలు విద్యుత్ శాఖ డిఈఈ కేవీ పాండురంగారావు ఒక ప్రకటనలో తెలియజేశారు. అంజయ్య రోడ్డు, పాత బిఎస్ఎన్ఎల్ ఆఫీస్, నిర్మల్ నగర్ పార్క్,జిఎస్ఆర్ హాస్పిటల్,బృందావన్ నగర్ , రిలయన్స్ స్మార్ట్ , పండరీపురం , పంచముఖ ఆంజనేయ స్వామి టెంపుల్ , సుందర్ నగర్ ,భవాని వీధి, ఐశ్వర్య నగర్, అయ్యప్ప స్వామి గుడి, శంకర నారాయణ కళ్యాణ మండలం ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని వినియోగదారులందరికీ తెలియజేశారు.

# నూతన యాప్ ద్వారా ఎరువుల పంపిణీపై రైతులకు అవగాహన

## పచ్చిరొట్ట ఎరువులకు 20లోవు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి







**గుడ్లూరు, పెన్ పవర్, జూన్ 16**

మండల కేంద్రంలో ఉన్న గుడ్లూరు-1, మండల పరిధిలో ఉన్న చిమిడిదిపాడు రైతు సేవా కేంద్రాల పరిదిలోని గ్రామాలయందు స్థానిక మండల వ్యవసాయ అధికారి బి.రవికుమార్ అధ్యక్షతన గ్రామ రైతులకు ఏపీఏఐఎంఎస్ 2.ా యాప్ ద్వారా రైతులకు యూరియా మరియు డీఏపి ఎరువులను రైతు సేవా కేంద్రాలు మరియు ఎరువుల డీలర్ల ద్వారా ఏ విధంగా పంపిణీ చేయబడుతాయో అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రవి కుమార్ మాట్లాడుతూ ఈ ఏపీఏఐఎంఎస్ 2.ా టెక్నాలజీ అనే సరిక్రొత్త విధానం ద్వారా గత ఖరీఫ్ లో సాగు చేసిన పంటలను అనుసరించి ఏ ఏ పంటలకు ఎంత మోతాదులో ఎరువులు మరి ముఖ్యంగా యూరియా మరియు డిఏపి అవసరమో అనగా వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు నిర్ణయించిన మోతాదు ప్రకారం యాప్ లో ఉంచబడినదన్నారు. తదనుగుణంగా మాత్రమే రైతులకు ఈ రెండు ఎరువులు ఇవ్వడం జరుగుతున్నది. యాప్ లో సూచించిన పంటల సరలి ప్రకారం మాత్రమే రైతులు ఎరువులు తీసుకోవాలని తెలిపారు. తద్వారా అధిక ఎరువుల మోతాదుని తగ్గించుకొని భూమి సముతుల్యతను కాపాడుకోవటం మన ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చునన్నారు. మోతాదును ఒక్కసారిగా కానీ, విడతలుగా కానీ పొందవచ్చునన్నారు. మరీ ముఖ్యంగా యూరియా వంటి ఎరువులను వ్యవసాయ పనులకు మాత్రమే వాడాలని, వ్యవసాయేతర పనులకు వాడకూడదని తెలియజేశారు. గత ఖరీఫ్ లో పండించిన పంట కాకుండా ఈ ఖరీఫ్ లో వేరే పంట వెయ్యదలచి ఆ పంట అనుసారంగా ఎరువులు పొందదలసినవారు మీయొక్క రైతు సేవా కేంద్రాల పరిదిలోని గ్రామ వ్యవసాయ లేదా గ్రామ ఉద్యాన సహాయకులను సంప్రదించి పంటను యాప్ లో మార్చుకొని ఎరువులు పొందవచ్చును. కావున రైతుసోదరులు ఈ విషయాన్ని గమనించి అవసరమైన మోతాదులో మాత్రమే ఎరువులను వినియోగించుకోవాలసినదిగా మరియు పచ్చిరొట్ట ఎరువులకొరకు ఇంకనూ రిజిస్ట్రేషన్ చేయించుకో దలచిన రైతులు ఈ నెల 20వ తేది లోపు చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమములో గుడ్లూరు-1 గ్రామ వ్యవసాయ సహాయకులు పి.సుధారాణి, చిమిడిదిపాడు గ్రామ ఉద్యాన సహాయకులు డి.వెంకటరావు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులు పరిశీలన



**వలేటివారిపాలెం, పెన్ పవర్ జూన్ 16**

పోకూరు, శాఖవరం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ వై. శంకరరావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబుకార్డు ఉండి అర్హులైన ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించాలని ఎంపీడీఓ శంకరరావు అన్నారు. గ్రామీణ ప్రాంత కూలీలకు రోజువారీ వేతనం రూ.300 వచ్చేలా పని చేయించాలని ఉపాధి హామీ పథకం సిబ్బందిని ఆదేశించారు. పని ప్రదేశాల్లో టార్పాలిన్ పట్టలు మరియు ఫస్ట్ ఎయిడ్ కిట్లను ఉంచాలని తెలిపారు. ఉపాధి పథకం పనికి వచ్చే కూలీలు పని ప్రదేశంలోకి వచ్చిన సమయం నుంచి 4 గంటలు కచ్చితంగా పని చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సుబ్బానాయుడు, రామకృష్ణ ఉపాధి కూలీలు ఉన్నారు.

# ట్రావెల్ బస్సును ఢీకొన్న ఆర్టీసీ సూపర్ డీలక్స్ బస్సు

## 8 మందికి గాయాలు



**గుడ్లూరు, పెన్ పవర్, జూన్ 16**

16వ నెంబర్ జాతీయ రహదారిపై ప్రైవేట్ ట్రావెల్ బస్సును, ఆర్టీసీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో 8 మందికి గాయాలు అయిన సంఘటన మంగళవారం వేకువజామున తెట్టు-శాంతినగర్ మధ్య చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుడ్లూరు మండలం తెట్టు-శాంతినగర్ మధ్య రోడ్డుపై ఆగి ఉన్న భార్గవ్ ట్రావెల్స్ బస్సును, ఆర్టీసీ సూపర్ డీలక్స్ ఎక్స్‌ప్రెస్ బస్సు వెనుక నుండి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినది. ఈ ప్రమాదంలో 8 మంది ప్రయాణికులకు గాయాలుకాగా, మిగిలిన ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కావలి ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగినదని ఎస్సై వి.వెంకట్రావు తెలియజేశారు.

# పోలీసుల చొరవతో కాపాడిన నిండు ప్రాణం

**పెన్ పవర్, సంతమాగులూరు, జూన్ 16**

కుటుంబ సభ్యుల అప్రమత్తత, అత్యవసర సేవల వేగవంతమైన స్పందన, పోలీసుల వేగపు చర్యలతో ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నం నుంచి ప్రాణాలతో బయటపడ్డాడు. సంతమాగులూరు మండలం పుట్టవారిపాలెం అడ్డరోడ్డు వద్ద మంగళవారం ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కర్నూలు పట్టణానికి చెందిన అబ్దుల్ రౌఫ్ (60) అనే లారీ డ్రైవర్ విధి నిర్వహణలో భాగంగా గుంటూరు వైపు వస్తుండగా పుట్టవారిపాలెం అడ్డరోడ్డు వద్ద లారీని నిలిపాడు. అనంతరం పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తన కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా తెలిపాడు. దీంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు వెంటనే అత్యవసర సహాయ నంబర్ 112కు సమాచారం అందించారు. సిసిఆర్ ఒంగోలు నుండి సమాచారం సంతమాగులూరు పోలీసులకు అందించడంతో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శేషగిరిరావు, ఎస్సై మేదరమెట్ల పట్టాభిరామయ్య తమ సిబ్బందిని వెంటనే అప్రమత్తం చేసి సదరు వ్యక్తి మొబైల్ ఫోన్ లొకేషన్ ఆధారంగా గాలింపు చేపట్టి, నిమిషాల వ్యవధిలోనే పుట్టవారిపాలెం అడ్డరోడ్డు వద్ద అతడిని గుర్తించారు. వెంటనే స్పందించి ఆత్మహత్యాయత్నాన్ని అడ్డుకుని అతని ప్రాణాలను కాపాడారు.



సమాచారం అందిన వెంటనే స్పందించి, ఫోన్ లొకేషన్ ఆధారంగా వ్యక్తిని గుర్తించి ప్రాణాలు కాపాడడంలో సంతమాగులూరు పోలీసులు చూపిన చొరవ ప్రశంసనీయమని స్థానికులు అభిప్రాయపడ్డారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సమయస్ఫూర్తి, వేగవంతమైన చర్యలతో ఒక నిండు ప్రాణం నిలవడం విశేషం. కుటుంబ సభ్యులు పోలీసు అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణను నిష్పక్షపాతంగా చేపట్టాలి

## అమడసాని బాలకేశవరెడ్డి



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 16**

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్న ఓటర్ల జాబితా సమగ్ర ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పూర్తిస్థాయి పారదర్శకతతో, నిష్పక్షపాతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరుకు న్యాయం జరిగేలా చూడాలని కోవిలంపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, బిఎల్ఏ అమడసాని బాలకేశవరెడ్డి అన్నారు మండలంలోని కోవిలంపాడు గ్రామంలో మంగళవారం 86వ పోలింగ్ బూత్ పరిధిలో బీఎల్ ఓ కళారాణి ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ దరఖాస్తు ఫారాలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సర్ కార్యక్రమం గురించి సర్వే గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం చేపడుతున్న ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు.జూలై 14వ తేదీ వరకు నెల రోజులపాటు ఇంటింటి సర్వే కార్యక్రమం కొనసాగుతుందని, ప్రతి కుటుంబం తమ ఓటరు వివరాలను సరిచూసుకొని అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో పాటు ఎన్యూమరేషన్ ఫారాలను సక్రమంగా నింపి బీఎల్ ఓలకు అందజేయాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా చూడాలని, అనర్హుల పేర్లు జాబితాలో చేరకుండా చూడాలని బిఎల్ఓ కు సూచించారు .ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితా ఖచ్చితత్వం ఎన్నికల పారదర్శకతకు కీలకమని, ప్రజలు తమ పేరు చిరునామా ఇతర వివరాలను పరిశీలించుకుని అవసరమైన మార్పులు చేర్పులు చేసుకోవాలని సూచించారు 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు సర్ ప్రక్రియను అధికారులు పారదర్శకంగా నిర్వహించేందుకు గ్రామస్తులు సహకరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎలికా వెంకటనారాయణ, దొనపాటి మోహన్ రెడ్డి, చందలూరి బాలకాశయ్య , బిఎల్ఏ దేవదానం, కాలువ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంస్య పతకం కైవసం చేసుకున్న రాయుడికి సత్కారం

## ఎమ్మెల్యే ముత్తుముల




**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 16**

తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో అంతర్జాతీయ పారా త్రోబాల్ పోటీల్లో కాంస్య పతకం కైవసం చేసుకొని దేశానికి, రాష్ట్రానికి, గిద్దలూరు నియోజకవర్గానికి గుర్తింపు తీసుకొచ్చిన బేస్తవారిపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన క్రీడాకారుడు రాయుడిని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ ను ప్రదర్శించి కాంస్య పతకం సాధించడం గొప్ప విజయమని కొనియాడారు. క్రీడాకారుడు రాయుడు సాధించిన ఈ విజయం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. కష్టపడి సాధన చేస్తే ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని క్రీడాకారుల పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు. అంతర్జాతీయ వేదికపై భారతదేశ జెండాను రెపరెపలాడించి, నియోజకవర్గానికి కీర్తి తీసుకొచ్చిన రాయుడికి ఎమ్మెల్యే అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ , బేస్తవారిపేట మండల ప్రజా ప్రతినిధులు, క్రీడాభిమానులు, పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు , క్రీడాకారుడి కుటుంబ సభ్యులు , పాల్గొన్నారు.

# మార్కాపురం డిపోలో యోగాంధ్ర కార్యక్రమం



**మార్కాపురం రూరల్ పెన్ పవర్ జూన్ 16**

ఏపీఎస్ఆర్టీసీ మార్కాపురం డిపోలోని ఆర్టీసీ గ్యారేజీలో ఈ రోజు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. డిపో మేనేజర్ లావణ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ లావణ్య మాట్లాడుతూ, ఆర్టీసీ ఉద్యోగులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండేందుకు యోగా ఎంతో ఉపయుక్తమని తెలిపారు. ప్రతిరోజూ కనీసం ఒక గంటపాటు వ్యాయామం మరియు యోగా చేయడం ద్వారా మానసిక ఒత్తిడి తగ్గి, ఆరోగ్యంగా ఉండవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ధనలక్ష్మి, సూపర్వైజర్లు, యూనియన్ ప్రతినిధులు, ట్రాఫిక్ మరియు గ్యారేజీ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన తాసిల్దార్ కలిసిన బ్రాహ్మణ సంఘం నాయకులు

**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 16**

కనిగిరి నూతన తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన టీవీ. కృష్ణ ప్రసాద్ ని మంగళవారం కనిగిరి బ్రాహ్మణ సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలువాతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో జాతీయ బ్రాహ్మణ యువజన కార్యదర్శి సంగరాజు సాయి మనోజ్, బ్రాహ్మణ కళ్యాణ సదన్ చైర్మన్ ధూళిపాళ్ల వీరభద్రరావు ,వీఆర్వో రామచంద్రుని రవి ,రిటైర్డ్ విఆర్ఓ మాంకాళి ప్రసాదు ,గణపవరపు రవి ,వాలిచర్ల అంబరీష్ ,తదితరులు పాల్గొన్నారు.




# పొగాకు రైతులను ఆదుకోండి

## -మాజీ ఎమ్మెల్యే దివి శివరాం



**కందుకూరు పెన్ పవర్, జూన్ 16:**

పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా బోర్డు అధికారులు చొరవ తీసుకొని పొగాకు కంపెనీ ప్రతినిధులపై ఒత్తిడి తేవాలని కందుకూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం బోర్డు అధికారి అట్లూరి శ్రీనివాసరావును కోరారు. మంగళవారం కందుకూరు పట్టణంలోని పామూరు రోడ్ లో గల పొగాకు బోర్డు ఫ్లోర్ నెం 27 నందు పొగాకుబేళు కొనుగోళ్లు జరుగుతున్న తీరును శివరాం పరిశీలించారు. అనంతరం బోర్డు అధికారి కార్యాలయంలో పొగాకు కంపెనీ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా మీ యాజమాన్యంతో మాట్లాడి రైతులకు న్యాయం చేయాలన్నారు. రైతులు వ్యవసాయం చేస్తేనే మీరు వ్యాపారం చేయగలరని దానిని దృష్టిలో పెట్టుకొని గిట్టుబాటు ధర వచ్చే విధంగా కొనుగోలు చేయాలన్నారు. రైతు భవన్ లో బోర్డు అధికారి శ్రీనివాసరావు తో కలిసి రైతులతో సమావేశమైన శివరాం రైతులు నాణ్యమైన పొగాకు బేళ్లను బోర్డుకు తీసుకువచ్చి గిట్టుబాటు ధర వచ్చే విధంగా చూసుకోవాల్సిన బాధ్యత రైతులపై ఉందన్నారు. త్వరలో రైతు నాయకుల ప్రతినిధి బృందంతో కలిసి పొగాకు కంపెనీల యాజమాన్యంతో సమావేశం అవుతామని అప్పటికి రైతులకు గిట్టుబాటు ధర కల్పించకపోతే వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి రైతుల సమస్యలను వివరించి న్యాయం జరిగే విధంగా ప్రయత్నం చేస్తామని రైతులకు శివరాం భరోసా కల్పించారు. గత సంవత్సరం ఏ విధంగా పొగాకు బేళ్లను కొనుగోలు చేశారో అదేవిధంగా ఈసంవత్సరం కూడా కొనుగోలు జరిపి రైతులకు సగటున కిలోకు 230 రూపాయలు వచ్చేలా చూడాలన్నారు. శివరాం వెంట రైతు నాయకులు తానికొండ రమణయ్య , వలేటి నరసింహం , గుర్రం లక్ష్మీ నరసింహం , మాజీ ఎంపీపీ పొడపాటి శ్రీనివాసరావు , ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే తదితరులు ఉన్నారు.



# ఏపీటీఎఫ్ క్యాష్ బ్యాగ్స్ ఆవిష్కరణ

## టీచర్ సరోజినమ్మ దంపతులకు ధన్యవాదాలు తెలిపిన ఏపీటీఎఫ్ నాయకులు







**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 16**

నూతన విద్యా సంవత్సరం లో ఉపాధ్యాయుల కు ఎంతో ఉపయోగకరమైన క్యాష్ బ్యాగ్స్ ఇవ్వడానికి సహకరించిన డి జి పేట టీచర్ ఈ సరోజినమ్మ కు ఏపిటిఎఫ్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. మండల కేంద్రంలోని సి యస్ పురం లో జరిగిన ఏపిటిఎఫ్ సమావేశంలో ఈ క్యాష్ బ్యాగ్స్ ఆవిష్కరణ జరిగినది. ఈ సందర్భంగా సరోజినమ్మ దంపతులను ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, జిల్లా కార్యదర్శి జి రామక్రిష్ణ, మండల నాయకులు తోట శ్రీనివాసులు జె ఎస్ ఆనంద్ బాబు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశం లో సి యస్ పురం నాయకులు ఒంగోలు వెంకటేశ్వర్లు, యస్ యం షరీఫ్, డి సుబ్బరాయుడు డి పున్నమ్మ, సి హెచ్ సునీతా దేవి, ఏ సాయి కుమార్, గండి సురేష్, బి చిన్న నారాయణ, చంద్ర శేఖర్, ఇండ్ల ప్రసాద్, వహీద్, ఎలికా శ్రీనివాసులు, హమ్మద్, జి రవీంద్ర, యం మధుబాబు, రహమత్ బాషా యన్ వి నారాయణ, ముప్పాళ్ల ప్రసాద్, గాంధీ, ఆదాం షా, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# టేకుల పెంట లో జరిగిన హత్య కేసులోని నలుగురు నిందితులకు జీవిత ఖైదు జరిమానా

**నిందితులకు జీవిత ఖైదు, ఒక్కొక్కరి 1000 రూపాయలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించిన మార్కాపురం 6వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జి వేల్పుల భవాని**

**పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు -కేసు పూర్వపరాలను వెల్లడించిన కొమరోలు ఎస్ఐ నాగరాజు**

**కొమరోలు పెన్ పవర్ జూన్ 16**

కొమరోలు మండలం చింతలపల్లి పంచాయతీలోని టేకుల పెంట గ్రామంలో 2015 సెప్టెంబరు 27వ తేదీన జరిగిన హత్య కేసులోని నలుగురు నింతులకు జీవిత ఖైదు ఒక్కొక్కరికి 1000 రూపాయలు చొప్పున జరిమానా విధిస్తూ మంగళవారం మార్కాపురం 6వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి వేల్పుల భవాని సంచలన తీర్పు వెల్లడించారు. కొమరోలు ప్రస్తుత ఎస్సై జె నాగరాజు. వెల్లడించిన కేసు పూర్వాపరాల వివరాల ప్రకారం... కొమరోలు మండలం చింతలపల్లి పంచాయతీలోని టేకుల పెంట గ్రామంలో ఆ గ్రామానికి చెందిన వీర్నేని లింగయ్య ఇతరులతో తరచుగా గొడవలు పడుతూ, తన ఆధిపత్యం కొనసాగిస్తుండగా ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు ఇబ్బందులకు గురవుతూ ఉండేవారు. అయితే అదే గ్రామానికి చెందిన కొండమల్ల శివ అనే యువకుడు ధైర్యంగా లింగయ్య తప్పులను ప్రశ్నిస్తూ అతనిని ఎదిరిస్తూ ఉండేవాడు. అయితే తన తప్పులను ప్రశ్నిస్తూ, తనకు భయపడకుండా ప్రతి విషయంలోనూ అడ్డు తగులుతున్నాడనే కారణంతో శివపై లింగయ్య కక్ష పెంచుకొని శివను శాశ్వతంగా అంతమొందించాలని దుష్టపన్నాగం పన్నాడు. శివ పై కక్ష పెంచుకున్న లింగయ్య అవకాశం కోసం ఎదురుచూస్తూ 2015 సెప్టెంబరు 27వ తేదీ సాయంత్రం లింగయ్య తో పాటు మరో ముగ్గురు శివ ఇంటి వద్ద మారణాయుధాలతో దాడి చేయగా, శివ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. సదరు సంఘటనపై 2015 సెప్టెంబర్ 28వ తేదీన కొమరోలు పోలీస్ స్టేషన్లో కొండమల్ల ఆది లక్ష్మమ్మ ఫిర్యాదు చేయగా, అప్పటి పోలీస్ అధికారి కేసు నమోదు చేశారు. అప్పటి గిద్దలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎండి ఫిరోజ్, మరో సిఐ శ్రీరామ్ దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్టు చేసి న్యాయస్థానంలో చార్జి సీటు దాఖలు చేశారు. అనంతరం అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కరణం విజయలక్ష్మి తరపున వాదించారు.



పోలీస్ సిబ్బంది సాక్షులను కోర్టులో సమయానుసారంగా హాజరు పరుస్తూ, మార్కాపురం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మార్గదర్శకత్వంలో పటిష్టమైన గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా సమర్థవంతంగా విచారణకు సరైన సాక్షాధారాలతో నిందితులపై నేర నిరూపణ చేశారు. వాటి ఆధారంగా మార్కాపురం 6వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి వేల్పుల భవాని ఈనెల 16వ తేదీన సంచల తీర్పు వెల్లడిస్తూ శివ హత్య కేసులోని నలుగురు నింతులైనా వీర్నేని లింగయ్య, మేకల తిరుమలయ్య, మేకల కోటయ్య మేకల చిన్న అల్లూరమ్మ లకు




జీవిత ఖైదు, ఒక్కొక్కరికి వేయి రూపాయలు చొప్పున జరిమానా విధిస్తూ సంచల తీర్పు చెప్పారని ఎస్ఐ నాగరాజు తెలిపారు. శివ హత్య కేసులోని నలుగురు నిందితులకు శిక్ష పడటంలో కృషిచేసిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కరణం విజయలక్ష్మి, అప్పటి పోలీస్ అధికారులు ప్రస్తుత గిద్దలూరు రూరల్ సీఐ జె. రామకోటయ్య, కొమరోలు ఎస్సై జి నాగరాజు ,కోర్టు లైసెన్స్ సిబ్బంది ఏఎస్ఐ శ్రీనివాసరావు, కోర్టు కానిస్టేబుల్ ఎస్కే అలీ లను మార్కాపురం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

## నూతన ఎస్సై వెంకటేశ్వరరెడ్డిని కలిసిన టిడిపి నాయకులు





**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 16**

సి ఎస్ పురం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పి.వెంకటేశ్వరరెడ్డిని మంగళవారం టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి మరియు టిడిపి నాయకులు ఎస్సై వెంకటేశ్వరరెడ్డిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి, జిల్లా చీఫ్ సొసైటీ డైరెక్టర్ కోనంగి వెంకటకొండయ్య, భైరవకోన దేవస్థాన మాజీ చైర్మన్ జి వెంకటరామరాజు, కోవిలంపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు చావా సుబ్బయ్య, పోకల మాల్యాద్రి, కోటగిరి ప్రసాద్, చందలూరి బాలకాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28న పల్స్ పోలియో కార్యక్రమం




**వలేటివారిపాలెం, పెన్ పవర్ జూన్ 16**

ఈనెల 28, 29, 30 తేదీల్లో మండలంలో అన్ని గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మణిదీపిక మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు . మండలంలోని 4,010 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. ఒక్కొక్క పోలియో బూత్ కి నలుగురు చొప్పున ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మణిదీప్ , డాక్టర్ శివ సిద్ధప్ప , డాక్టర్ చందన , సి హెచ్ ఓ శివరామయ్య , పీ.హెచ్.ఎన్.కేస్ సారమ్మ ,ఆరోగ్య పరిరక్షణ కేంద్రం పద్మావతి కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. అనంతరం ప్రాథమిక కేంద్రం దగ్గర నుంచి ర్యాలీ నిర్వహించారు.

## డయేరియాపై అవగాహన ర్యాలీ





**పొన్నలూరు పెన్ పవర్ , జూన్ 16**

స్థానిక ప్రాథమిక వైద్యశాల నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు మంగళవారం వైద్య అధికారి రవి కిరణ్ ఆధ్వర్యంలో డయేరియా పై అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. వైద్య అధికారి రవి కిరణ్ మాట్లాడుతూ డయేరియాను నివారించాలంటే పరిశుభ్రత పాటించటం చాలా ముఖ్యం అని నీటిని కాచి చల్లార్చి వడపోసి తాగాలని తెలిపారు. అపరిశుభ్రంగా ఉండే చోట ఆహారం తినకూడదని, ఈగలు వాలిన వాటిని తినటం వల్ల డయేరియాతోపాటు కామెర్లు టైఫాయిడ్ కలరా వంటి వ్యాధులు సోకే ప్రమాదం ఉందని అన్నారు. డయేరియా బారిన పడిన వారికి జింక్ టానిక్ తప్పనిసరిగా ఇవ్వాలని, పిల్లలకు వయసును బట్టి సిరప్, పెద్దవారికి మాత్ర రూపంలో అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు మల్లికార్జున, సునీల్, సిహెచ్వో భాస్కరరావు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## జూలై 11న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను

# జయప్రదం చేయండి

**- సీనియర్ సివిల్ జడ్జి మండల న్యాయ సేవాధికారి కమిటీ చైర్మన్ బులికృష్ణ**






**కందుకూరు పెన్ పవర్, జూన్ 16:**

జాతీయ లోక్ అదాలత్ జూలై 11వ తేదీన కందుకూరు కోర్టు నందు మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో జరగనున్నదని జాతీయ లోక్ అదాలత్ నందు ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టవలసిందిగా కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి పోలీస్ అడ్వకేట్స్ మీటింగ్ లో మాట్లాడుతూ తెలియజేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రెవెన్యూ, బ్యాంక్, బిఎస్ఎన్ఎల్, మున్సిపల్ అధికారులు ఎక్కువ కేసులు పరిష్కారమయేందుకు చూడాలని కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి కం మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్ కే.కే.వి బులికృష్ణ తెలిపారు. కోర్టుల వరకు వెళ్ళని ఫ్రీ లిటిగేషన్ కేసులను కూడా పరిష్కరించు కోవలసినదిగా తెలియజేశారు. కోర్టులోని అన్ని రకముల సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, భరణం కేసులు, గృహహింస కేసులు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, పరిష్కరించబడతాయని ఈ ప్రకటనలో తెలియజేశారు. ఈ అవకాశమును కక్షిదారులు అందరూ సద్వినియోగం చేసుకోవలసినదిగా సీనియర్ సివిల్ జడ్జి గారు తెలిపారు. జూలై 11వ తేదీన జాతీయ లోక్ అదాలత్ కందుకూరు కోర్టు నందు జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశమును కక్షిదారులు అందరూ సద్వినియోగం చేసుకొని కేసులు త్వరితగతిన పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఐ. దుర్గా కళ్యాణి , అడిషనల్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ అన్నపూర్ణ, కందుకూరు సబ్ డివిజనల్ డి.ఎస్.పి బాల సుబ్రహ్మణ్యం , కందుకూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వలేటి శ్రీధర్ నాయుడు, సీనియర్, జూనియర్ మహిళా న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గడ్డం బ్రదర్స్



**పెన్ పవర్, సంతమాగులూరు, జూన్ 16**

అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్‌తో కలిసి సంతమాగులూరు గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు గడ్డం సుబ్బారెడ్డి, నర్సిరెడ్డి సోదరులు మంగళవారం తాడేపల్లిలో వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంతమాగులూరు మండలంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, క్షేత్రస్థాయిలో వైఎస్సార్సీపీ పరిస్థితిపై జగన్‌తో చర్చించినట్లు సమాచారం. మండలంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై కూడా అభిప్రాయాలు పంచుకున్నట్లు తెలిసింది. ఈ సమావేశం అనంతరం నాయకులు పార్టీ కార్యకలాపాలపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం.

## పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కోరుతూ జూన్ 19న ట్రాక్టర్ ర్యాలీకి తరలిరండి



**కందుకూరు పెన్ పవర్ జూన్ 16**

పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, పొగాకు రైతుల సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని ఈనెల 19న ఒంగోలులో జరిగే ట్రాక్టర్ ర్యాలీ కి రైతులందరూ తరలిరావాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జే. జయంతిబాబు కోరారు. మంగళవారం ఉదయం కందుకూరులోని 27వ పొగాకువేలం కేంద్రం వద్ద రైతులను ఉద్దేశించి జే. జయంతిబాబు మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ పొగాకు ధర విషయంలో రైతులందరూ సంతృప్తికరంగా ఉన్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కే అచ్చె నాయుడు పేర్కొనడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. పొగాకు పంట పండించేందుకు రైతులకు అధికంగా ఖర్చులు అయ్యాయని,తీరా పండినపంటకు ప్రభుత్వం ధర కల్పించకపోవడం పట్ల రైతులందరూ ఆందోళనకరంగా ఉన్నారని తెలిపారు. ఇటీవల వ్యవసాయ శాఖా మంత్రి ఇచ్చిన ప్రకటన అందుకు విరుద్ధంగా ఉందని తెలిపారు. రైతులందరికీ కనీస మద్దతు ధర రాక పొగాకు వేలం కేంద్రాల వద్ద నిరసన తెలుపుతున్నా, ప్రభుత్వానికి పట్టకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 19 జరిగే ట్రాక్టర్ ర్యాలీకి అధిక సంఖ్యలో రైతులు తరలి రావాలని కోరారు. పొగాకువేలం కేంద్రం వద్ద రైతులతో జరిగిన సమావేశంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు ఎస్.ఏ. గౌస్, జీవీబీ కుమార్,రైతులు టీ. రమణయ్య, దామా. ప్రవీణ్, వలేటి. నరసింహం, రామచంద్రారెడ్డి, గుత్త.గోపి తదితరులు పాల్గొన్నారు.

## సర్ కార్యక్రమంలో రాజకీయ జోక్యానికి తావు లేకుండా చూడాలి -దుగ్గిరెడ్డి జయరెడ్డి

**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 16**

కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ కార్యక్రమాన్ని రాజకీయ జోక్యానికి తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర రైతు విభాగం జాయింట్ సెక్రటరీ దుగ్గిరెడ్డి జయరెడ్డి అన్నారు మండలంలోని కోవిలంపాడు గ్రామంలో ఎస్టీ కాలనీలో పోలింగ్ బూత్ నంబర్-87 పరిధిలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మంగళవారం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ ఆఫీసర్ షేక్ అఫ్రూజ్ ఇంటింటికి వెళ్లి ఓటర్లకు సవరణ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ ఎన్యుమరేషన్ దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం నకు రాష్ట్ర వైఎస్సార్సీపీ రైతు విభాగం జాయింట్ సెక్రటరీ, బిఎల్ఏ దుగ్గిరెడ్డి జయరెడ్డి పాల్గొని ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియ, దరఖాస్తుల పంపిణీ, ఓటర్ల వివరాల సేకరణ తదితర అంశాలను పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జయరెడ్డి మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎంతో



కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని సూచించారు. కొత్తగా ఓటరు హక్కు పొందిన యువత, చిరునామా మారిన వారు, పేర్లలో లేదా ఇతర వివరాల్లో సవరణలు అవసరమైన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రతి అర్హుడి పేరు ఓటర్ల జాబితాలో నమోదు కావడం ప్రజాస్వామ్య బలోపేతానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు షేక్ ఖాదర్, దేవదానం, ఆలా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొండపి పోలీస్ అధికారులపై తీవ్ర అనైతిక ప్రవర్తన ఆరోపణలు

## గుంటూరు జిల్లా పోలీసు ఫిర్యాదుల అథారిటీ సంచలన తీర్పు







**లిజరుగుమల్లి/ గుంటూరు, జూన్ 16 పెన్ పవర్**

ప్రకాశం జిల్లా కొండేపి మండలం జాళ్ళపాలెం గ్రామంలో ఇనుప షీటు బంకును జె సి బి తో కూల్చివేసిన ఘటనలో స్థానిక పోలీసు అధికారులు తీవ్ర అధికార దుర్వినియోగం చేశారని గుంటూరు జిల్లా పోలీసు ఫిర్యాదుల అథారిటీ తీర్పు ఇచ్చింది. ఈ సంఘటనలో ఎస్ఐ ప్రేమ్కుమార్ మరియు సీఐలసోమశేఖర్ పై సీరియస్ మిస్‌కండక్ట్(తీవ్ర అనైతిక ప్రవర్తన) ఆరోపణలు నిరూపితమయ్యాయి. ఫిర్యాదుదారు మారంరెడ్డి కొండలరావు జాళ్ళపాలెం గ్రామానికి చెందిన వ్యవసాయదారుడు. ఆయన సోలార్ మోటార్లు, సోలార్ ఫెన్సింగ్ మరమ్మతులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తన పనుల కోసం గ్రామంలోని ఒక ఖాళీ స్థలంలో భూమా కోటేశ్వరమ్మ అనుమతితో ఇనుప షీటు బంకు/షెడ్ నిర్మించుకుని, అక్కడ మోటార్లు, బ్యాటరీలు, సోలార్ ప్యానెల్స్ వంటి వస్తువులను ఉంచేవారు. మార్చి 29, 2025న ఆయన ఒంగోలులో ఉన్న సమయంలో భూమా కుటుంబం వ్యక్తులు (భూమా 2వ, 3వ, 4వ కొటయ్యలు, బండి నారసింహం తదితరులు) జె సి బి ని ఉపయోగించి బంకును పూర్తిగా కూల్చేశారని ఫిర్యాదు. ఈ ఘటనను ఆయన ఇంటి మూడవ అంతస్తుపై ఏర్పాటు చేసిన సి సి టి వి కెమెరాలు స్పష్టంగా రికార్డు చేశాయి. సి సి టి వి లో పోలీసు సిబ్బంది జె సి బి డ్రైవర్‌కు ఆదేశాలు ఇస్తున్నట్టు కూడా కనిపించింది. ఘటన జరిగిన వెంటనే కొండల రావు వాట్సాప్ ద్వారా సి సి టి వి ఫుటేజ్‌తో పాటు ఫిర్యాదు చేశారు. ఏప్రిల్ 2న రాతపూర్వకంగా కొండేపి పోలీస్ స్టేషన్‌కు, తర్వాత ఎస్పీ ఎస్ డి పి ఒ లకు ఫిర్యాదులు చేశారు. అయినప్పటికీ పోలీసులు నాలుగు నెలల పైగా ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయకపోవడం, తప్పుడు ఎండార్స్‌మెంట్లు ఇవ్వడం, వివరణల్లో అసంబద్ధతలు చెప్పడం వంటి ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్సై డి ప్రేమ్ కుమార్ ప్రస్తుతం కందుకూరు పోలీస్ డివిజన్లోని వలేటివారిపాలెం స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తుండగా, సర్కిల్ ఇన్స్పెక్టర్ జి సోమశేఖర్ బాపట్ల జిల్లా చీరాల ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా పనిచేస్తున్నారు.

అథారిటీ తీర్పు:

గుంటూరు జిల్లా పోలీసు ఫిర్యాదుల అథారిటీ చైర్మన్ ఆర్. నిరంజన్ నేతృత్వంలోని విచారణలో ఫిర్యాదుదారు మారం రెడ్డి కొండలరావు సమర్పించిన సి సి టి వి ఫుటేజ్ (పెన్ డ్రైవ్), ఇతర సాక్ష్యాలు కీలకమయ్యాయి. ప్రతివాదులు ఎస్ఐ బి. ప్రేమ్ కుమార్ మరియు సీఐ జి.సోమ శేఖర్ ఇచ్చిన వివరణలు ఒకదానికొకటి విభేదిస్తున్నాయని, సి సి టి వి ఆధారంగా పోలీసుల పాల్గొన్నట్టు స్పష్టమవుతోందని అథారిటీ గమనించింది. క్రైమ్ నం. 16/డి పి సి ఎ /జి ఎన్ టి 2025లో జూన్ 8, 2026న ఇచ్చిన తీర్పులో అథారిటీ ఇలా అన్నది. "ప్రతివాదులైన పోలీస్‌అధికారులు ఎస్ఐ మరియు సీఐ తీవ్ర అధికార దుర్వినియోగం చేశారు. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మరియు డిస్టిక్ పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ రూల్ 2(1) ప్రకారం తీవ్ర క్రమశిక్షణ ఉల్లంఘన కి లోబడుతుంది." ఈ తీర్పుతో స్థానిక పోలీసు వ్యవస్థపై తీవ్ర ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. ఫిర్యాదుదారు మారం రెడ్డి కొండలరావు రూ.5 లక్షల విలువైన వస్తువులు నష్టపోయినట్టు ఆరోపించారు.ప్రస్తుతం ఈ తీర్పు ఆధారంగా పోలీసు ఉన్నతాధికారులు ఎస్ఐ మరియు సీఐలపై శాసనబద్ధ చర్యలు ప్రభుత్వం చేపడితే పోలీసు శాఖలోని అధికారులు ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించే అవకాశాలు పెరుగుతాయని స్థానికులు భావిస్తున్నారు.

## యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**త్రిపురాంతకం పెన్ పవర్ జూన్ 16**

ఈ నెల 18వ తేదీన శ్రీ బాల త్రిపుర సుందరీదేవి ఆలయ సమీపంలో నిర్వహించనున్న "యోగాంధ్ర" కార్యక్రమం ఏర్పాట్లను మార్కాపురం జిల్లా కలెక్టర్ విజయ సునీత, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు మంగళవారం పరిశీలించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు చేపట్టిన ఏర్పాట్లు, పాల్గొనేవారికి కల్పిస్తున్న సౌకర్యాలు, వేదిక నిర్మాణం, పారిశుద్ధ్యం, తాగునీరు, భద్రతా చర్యలు తదితర అంశాలను అధికారులు పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు నాయకులు పాల్గొని కార్యక్రమ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. యోగాంధ్ర కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని అధికారులు కోరారు. సిఐ అస్సాన్, ఎస్సై శివ రామయ్య, ఎమ్మార్వో వాసుదేవరావు, ఎంపీడీవో మురళి, అధికారులు పాల్గొన్నారు.

## సజ్జలకు కలసిన షశీషీర్ ఆలీబెగ్



**మార్కాపురం పెన్ పవర్ జూన్16**

వైసిపి పార్టీ స్టేట్ కో - ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం తన నివాసంలో ఆయనను ఆ పార్టీ రాష్ట్ర సెక్రెటరీ, కొండపి నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి డాక్టర్ మీర్జా షశీషీర్ ఆలీబెగ్ మర్యాద పూర్వకంగా కలసి బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని ఆయన అలీబెగ్ కు సూచించారు. అదే సందర్భంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని సజ్జల ఆదేశించినట్లు వైసిపి స్టేట్ సెక్రెటరీ డాక్టర్ మీర్జా షశీషీర్ ఆలీబెగ్ అన్నారు.

## నూతన ఎస్సై వెంకటేశ్వరరెడ్డిని సన్మానించిన నాగిశెట్టి, మన్నేపల్లి




**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 16**

సి ఎస్ పురం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా పి. వెంకటేశ్వరరెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మండల కేంద్రంలోని సి ఎస్ పురం పోలీస్ స్టేషన్ కార్యాలయంలో మంగళవారం టిడిపి సీనియర్ నాయకులు నాగిశెట్టి చిన్న మాలకొండయ్య, మండల తెలుగు యువత నాయకులు మన్నేపల్లి కార్తీక్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వరరెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వి బైలు మాజీ సర్పంచ్ వెంకటసుబ్బయ్య, టిడిపి నాయకులు గజ్జల కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజయోత్సవ సభలో ఎమ్మెల్యేను సన్మానించిన బిజెపి నాయకులు

**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 16**

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం కనిగిరి అమరావతి గ్రౌండ్లో కనిగిరి శాసనసభ్యులు ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి బీఎల్ ఏ-2 నియోజకవర్గ కన్వీనర్ నరాల శ్రీనివాసులురెడ్డి, జిల్లా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐర్) కో-కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ పలు అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ పథకాల



అమలులో ఎమ్మెల్యే చొరవ ప్రశంసనీయమని వారు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గ అభివృద్ధికి ఇదే స్థాయిలో కృషి కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఇండ్ల వెంకట సత్యం, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## 18 న ఒంగోలులో రాష్ట్ర ప్రభుత్వ రెండేళ్ల విజయోత్సవ సంబరాలు

### - జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి



**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 16**

రాష్ట్ర ప్రభుత్వ రెండేళ్ల పాలన విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ రెండేళ్ల పాలన విజయోత్సవ సంబరాలు ఈ నెల 18వ తేది ఒంగోలు నగరంలోని ఎస్జివిఎస్ కళ్యాణ మండపంలో నిర్వహించనున్న నేపధ్యంలో, మంగళవారం జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి ఎస్జివిఎస్ కళ్యాణ మండపాన్ని సందర్శించి, విజయోత్సవ సంబరాల ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ రెండేళ్ల పాలన విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించేలా, ఎలాంటి పోరాపాట్లుకు తావివ్వకుండా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలన్నారు. జాయింట్ కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి మాధురి, ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి, డ్వామా పిడి జోసఫ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పాస్‌పోర్ట్ పోయినట్లు ప్రకటన

**కందుకూరు, పెన్ పవర్ జూన్16**

కందుకూరుకు చెందిన కరణం శ్రీనివాసరావు తన పాస్‌పోర్ట్ పోయినట్లు తెలిపారు. ఆయన అందించిన వివరాల ప్రకారం, కరణం శ్రీనివాసరావు (జననం: 15-06-1986), తండ్రి కరణం సురేష్, తల్లి కరణం భారతి. పోయిన పాస్‌పోర్ట్ నంబర్ జు7815577 కాగా, సంబంధిత ఫైల్ నంబర్ హెచ్ వైడి 260178503 గా ఉంది. ఈ పాస్‌పోర్ట్ 08-03-2004న జారీ చేయబడగా, 07-03-2014తో గడువు ముగిసింది.సదరు పాస్‌పోర్ట్ ఇటీవల పోయినట్లు గుర్తించిన బాధితుడు, ఎవరికైనా ఈ పాస్‌పోర్ట్ లభించినట్లయితే సమీప పోలీస్ స్టేషన్‌కు అప్పగించాలని లేదా సంబంధిత వ్యక్తికి సమాచారం అందించాలని కోరారు. పాస్‌పోర్ట్ దుర్వినియోగం కాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎవరికైనా పాస్పోర్ట్ దొరికితే ఈ నెంబర్ కు 9736420456 ఫోన్ చేయాలని కోరారు.

## కూటమి ప్రభుత్వ రెండేళ్ల విజయోత్సవ సభకు ఏర్పాట్లు

**కందుకూరు, పెన్ పవర్ జూన్16**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా కందుకూరులో భారీ విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం బుధవారం ఉదయం 10 గంటలకు కందుకూరు లోని ఎస్వీఎస్ ఫంక్షన్ హాల్‌లో జరగనుంది. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ సభలో కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై చర్చించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమా



నికి ముఖ్య అతిథులుగా నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బీద రవిచంద్ర యాదవ్, నియోజకవర్గ పరిశీలకురాలు మట్టెం శ్రావణి రెడ్డి హాజరుకానున్నారు. అలాగే తెలుగు దేశం, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. కూటమి ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ విజయోత్సవ సభను విజయవంతం చేయాలని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## రామ్మోహననాయుడికి అవకాశం లేదా...

**శ్రీకాకుళం జూన్ 16, పెన్ పవర్: :** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. ప్రారంభానికి కూత వేటు దూరంలో నిలిచింది. వచ్చే నెలలో ప్రారంభోత్సవం ఉంటుందన్న టాక్ నడుస్తోంది. మరోవైపు ప్రైవేటు విమానయాన సంస్థలు తమ కార్యకలాపాలను జూలై 5 నుంచి ప్రారంభించనున్నాయి. వాటికి సంబంధించి ప్రత్యేక ప్రకటన కూడా చేశాయి. ప్రస్తుతం చూస్తుంటే మాత్రం జూలైలో విమానాశ్రయం ప్రారంభం గ్యారెంటీ అని తెలిపోయింది.భోగాపురం విమానాశ్రయ నిర్మాణ పనులు శరవేగంగా జరగడంలో.. ఉత్తరాంధ్రకు చెందిన పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కృషి ఉంది. గత రెండేళ్లుగా ఆయన నిరంతరం పర్యవేక్షిస్తూ పనులను పరుగెత్తించారు. అందుకే పనులు చాలా వేగంగా కొనసాగాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడంతోనే చాలా వేగంగా పనులు జరిగాయి. ఇక్కడ విమాన రాకపోకలకు సంబంధించి ట్రయల్ రన్ సక్సెస్ అయ్యింది. చివరిగా పెండింగ్ పనులు జరుగుతున్నాయి. వచ్చే నెలలో ప్రారంభోత్సవానికి సంబంధించి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభించేందుకు కసరత్తు జరుగుతోంది.అయితే ఈ విమానాశ్రయ ప్రారంభోత్సవ సమయానికి కింజరాపు రామ్మోహన్ నాయుడు పరిస్థితి ఏంటనే చర్చ నడుస్తోంది. ఆయన ప్రస్తుతం పౌరవిమానయాన శాఖ మంత్రిగా ఉన్నారు. 2024 ఎన్నికల్లో మోడీ నేతృత్వంలో ఎన్డీఏ మూడోసారి అధికారంలోకి వచ్చింది. తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామి కావడంతో ఆ పార్టీకి రెండు మంత్రి పదవులు దక్కాయి కేంద్రంలో. రామ్మోహన్ నాయుడుకు కీలకమైన పౌర విమానయాన శాఖ దక్కింది. అయితే ఆయన బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి ఏదో ఒక వివాదం రేగుతూనే ఉంది. ఆయన శాఖ మార్పు ఉంటుందన్న ప్రచారం ఎప్పటినుంచో ఉంది.కేంద్ర మంత్రివర్గ విస్తరణ చేపట్టేందుకు నరేంద్ర మోడీ కసరత్తు ప్రారంభించినట్లు ప్రచారం నడుస్తోంది. ఈ నెల 20న ముహూర్తంగా నిర్ణయించినట్లు సమాచారం. ఈనెల 18 తో రాజ్యసభ ఎన్నికల ప్రక్రియ కూడా పూర్తవుతుంది.

# ప్రతి ప్రాణం విలువైనదే

## రోడ్డు ప్రమాదాల నివారణకు సమిష్టికృషి అవసరం

### - జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 16**

రోడ్డు ప్రమాదాల నివారణకు సమిష్టిగా కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి చెప్పారు. ప్రమాదాలకు గురైన వారికి సత్వర వైద్య సహాయం అందడంలో ప్రజలు కూడా తమ వంతు బాధ్యత వహించేలా వారికి విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. మంగళవారం ప్రకాశం భవనంలో ఆమె అధ్యక్షతన జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం జరిగింది. ప్రాణాపాయ ప్రమాదాలు గత ఏడాదితో పోల్చితే 25 శాతం తగ్గాయని పోలీస్ అధికారులు ఈ సమావేశంలో వివరించారు. దీనిపై ఆమె స్పందిస్తూ ప్రతి ప్రాణం విలువైనదని అన్నారు. రోడ్డు ప్రమాదాల్లో ఒక్కరు కూడా చనిపోకూడదని చెప్పారు. మరమ్మతులు, రహదారులపై అవసరమైన చోట బారికేడ్లు, సిమెంట్ బ్లాక్స్, బ్లింకింగ్ లైట్స్, సైన్ బోర్డ్స్ వంటివి ఏర్పాటు చేయటంలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె దిశా నిర్దేశం చేశారు. ప్రమాదాలు జరగకుండా అధికార యంత్రాంగపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రమాదాలకు గురైన వారికి వైద్య సహాయం అందటంలో జాప్యం లేకుండా చూడాలన్నారు. ఈ



విషయంలో ప్రజల కూడా సహకరించాలని ఆమె కోరారు. ప్రమాద సమాచారాన్ని వెంటనే పోలీసులకు, వైద్యులకు తెలియజేయాలని చెప్పారు. ఈ విధమైన సహాయం చేయడం ద్వారా బాధితుల ప్రాణాలను కాపాడినవారవుతామని అన్నారు. ఇలాంటి గుడ్ సమారిటన్లను ప్రభుత్వం అభినందిస్తుందని, ' పోలీస్ విచారణ'ల పేరుతో భయపడాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. ఈ దిశగా ప్రమాద బాధితుల ప్రాణాలను కాపాడడంలో, సత్వర వైద్య సహాయం అందడంలో ' గుడ్ సమారిటన్లు ' గా నిలిచిన మద్దిపాడు మండలం మల్లవరం గ్రామానికి చెందిన రవి ప్రసాద్, మార్కాపురం జిల్లా పెద్దారవీడు మండలం బొద్రెడ్డిపల్లి గ్రామానికి చెందిన డి.వెంకట రమణారెడ్డిలను ఈ సమావేశంలో ఘనంగా సత్కరించి ఆర్థిక సహాయం అందించారు. రోడ్డు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందేలా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం రాహత్ వంటి పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు జాయింట్ కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో డిటిసి ఆర్.సుశీల, ఒంగోలు ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడు, డి.ఎస్.పి. ఆర్. శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఎస్.ఈ. రవినాయక్, డీఈవో రేణుక, డీఎస్ఓ పద్మశ్రీ, డీ.ఎం.హెచ్.ఓ. వెంకటేశ్వర్లు, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ హేమంత్, జి.జి.హెచ్.సూపరింటెండెంట్ మాణిక్యరావు, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం సత్యనారాయణ, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ప్రతినిధులు, అన్ని మున్సిపాలిటీల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

పెన్ పవర్
బుధవారం 17 జూన్ 2026

# ఫిఫా వరల్డ్ కప్‌లో కోహ్లీ హవా.. విరాట్ వరల్డ్ కప్ గెలుస్తాడా?
# అంటూ ఫ్యాన్ టార్చర్.. ఐషోస్పీడ్ ఏం చేశాడంటే!





**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికాలో జరుగుతున్న ఫుట్‌బాల్ వరల్డ్ కప్ 2026లో కూడా కింగ్ విరాట్ కోహ్లీ రేంజ్ ఏంటో తెలిసే ఒక క్రేజీ అండ్ ఫన్నీ సీన్ చోటు చేసుకుంది. వరల్డ్ ఫేమస్ యూట్యూబ్ స్ట్రీమర్ ఐషోస్పీడ్ ఒక లైవ్ స్ట్రీమింగ్‌లో ఉండగా.. ఒక ఫ్యాన్ పదే పదే కోహ్లీ గురించి అడిగిన ఒకే ఒక ప్రశ్న స్పీడ్‌కు పిచ్చెక్కించింది. దాంతో విసిగిపోయిన స్పీడ్.. తనదైన స్టైల్ లో ఇచ్చిన రియాక్షన్ ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుంది.

**కోహ్లీ కప్ గెలుస్తాడా బ్రో?:**

ఫిఫా వరల్డ్ కప్ జరుగుతున్న ఒక నగరంలో ఐషోస్పీడ్ రోడ్డుపై నడుస్తూ ఫ్యాన్స్ మధ్య లైవ్ స్ట్రీమింగ్ చేస్తున్నాడు. అక్కడ ఉన్న ఫుట్‌బాల్ వాతావరణాన్ని ఎంజాయ్ చేస్తూ అందరితో ముచ్చట్లు పెడుతున్న టైమ్‌లో.. గుంపులో ఉన్న ఒక ఫ్యాన్ గట్టిగా అరుస్తూ, ఈజ్ విరాట్ కోహ్లీ విన్నింగ్ ద వరల్డ్ కప్? (విరాట్ కోహ్లీ వరల్డ్ కప్ గెలుస్తాడా?) అని పదే పదే అడగడం స్టార్ట్ చేశాడు. అయితే, మొదట స్పీడ్ ఆ ప్రశ్నను పెద్దగా పట్టించుకోకుండా లైట్ తీసుకున్నాడు. కానీ ఆ ఫ్యాన్ మాత్రం అస్సలు తగ్గలేదు.. స్పీడ్ లైవ్ స్ట్రీమింగ్‌కు అడ్డొచ్చేలా కంటిన్యూస్‌గా అదే క్వశ్చన్‌ను రిపీట్ చేశాడు.

**చిరాకుతో ఊగిపోయిన ఐషోస్పీడ్:**

ఆ ఫ్యాన్ అడిగిన ప్రశ్నతో లైవ్‌కు డిస్టర్బెన్స్ రావడంతో.. ఐషోస్పీడ్ తన ట్రేడ్‌మార్క్ యానిమేటెడ్ అగ్రెసివ్ స్టైల్‌లో గట్టిగా అరుస్తూ, విరాట్ కోహ్లీ ఈజ్ విన్నింగ్ ద వరల్డ్ కప్! (హా.. విరాట్ కోహ్లీనే వరల్డ్ కప్ గెలుస్తున్నాడు!) అంటూ కోపంగా ఆన్సర్ ఇచ్చాడు. ఆ సీన్ చూడగానే చుట్టూ ఉన్న వాళ్లంతా ఒక్కసారిగా నవ్వేశారు. ఈ క్లిప్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది.

**ఫుట్‌బాల్ వరల్డ్ కప్‌లో క్రికెట్ పంచాయితీ:**

ఈ వీడియో చూసిన నెటిజన్లు తెగ నవ్వుకుంటున్నారు. అక్కడ జరుగుతోంది ఫిఫా ఫుట్‌బాల్ వరల్డ్ కప్ కాబట్టి.. ఆ ఫ్యాన్ అడిగిన ప్రశ్న వచ్చే ఏడాది (2027) జరగబోయే ఐసీసీ క్రికెట్ వరల్డ్ కప్ గురించి అయి ఉంటుందని ఫ్యాన్స్ డిసైడ్ అయ్యారు. ఇక క్రిస్టియానో రొనాల్డోకి పెద్ద ఫ్యాన్ అయిన ఐషోస్పీడ్‌కు.. గతంలో ఇండియా వచ్చినప్పుడు విరాట్ కోహ్లీ క్రేజ్ ఏంటో ఆల్రెడీ రుచి చూశాడు. ఇప్పుడు ఫుట్‌బాల్ వరల్డ్ కప్ వంటి ఒక గ్లోబల్ ఈవెంట్‌లో కూడా కోహ్లీ పేరు ఇలా మారుమోగిపోవడం చూసి కింగ్ ఫ్యాన్స్ విరాట్ కోహ్లీ రేంజ్ అన్ స్టాపబుల్ బ్రో అంటూ కాలర్ ఎగరేస్తున్నారు.

# మెస్సీ అంటే ప్రపంచానికి పిచ్చి.. అతడి ఆట కోసం వెయిటింగ్.. కోచ్ వ్యాఖ్యలు వైరల్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఫిఫా ప్రపంచ కప్ లో భాగంగా ఈరోజు ( జూన్ 17న తెల్లవారుజామున, బుధవారం) రాత్రికి అల్జీరియాతో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా తమ తొలి మ్యాచ్ ఆడబోతుంది. ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సికి ఇది 200వ ఇంటర్నేషనల్ మ్యాచ్ కావడం విశేషం.. ఈ ఫిఫా ప్రపంచ కప్ మెస్సికి చివరిదంటూ వార్త కథనాలు వస్తున్నాయి. దీంతో మెస్సిని మైదానంలో చూడాలని భారీగా ఫ్యాన్స్ వెయింటింగ్ చేస్తున్నారు. కొంతకాలంగా కండరాల గాయంతో ఇబ్బంది పడుతున్న లియోనల్.. పూర్తి ఫిట్‌నెస్ సాధించినట్లు టాక్. ఇక అర్జెంటీనా ప్రధాన కోచ్ లియోనెల్ స్కలోని.. మెస్సిపై ప్రశంసలు గుప్పించాడు. ప్రపంచ మొత్తం అతడి కోసం వేచి చూస్తోందని వెల్లడించాడు.

**మెస్సి కోసం ప్రపంచం మొత్తం వెయిటింగ్:**

అర్జెంటీనా ఫ్యాన్స్ మాత్రమే కాదు.. ప్రపంచం మొత్తం లియోనల్ మెస్సిని గ్రౌండ్ లో చూడాలని ఈగర్ గా వెయిటింగ్ చేస్తుంది. అతడు కేవలం మా జట్టుకే కాదు ప్రపంచ ఫుట్‌బాల్‌కే ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు.. మెస్సి గురించి చెప్పడానికి ఏమీ లేదు.. అతడు ఎప్పుడూ జట్టుకు అండగా నిలిచాడు.. టీమ్ విజయాల్లో మెస్సి పాత్రే అత్యంత కీలకం అన్నాడు. మెస్సి ఫుట్‌బాల్ దేవుడు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని స్కలోని చెప్పుకొచ్చాడు.

**మెస్సితో కలిసి ఆడటం గర్వంగా ఉంది:**

ఖతార్ వేదికగా జరిగిన ఫిఫా ప్రపంచ కప్ 2022 టైటిల్‌ను అర్జెంటీనా దక్కించుకున్న విషయం తెలిసిందే. మరోసారి టైటిల్‌ను నిలబెట్టుకోవాలనే టార్గెట్ తో బరిలోకి మెస్సి సేన దిగబోతుంది. ఈ సందర్భంగా మెస్సి సహచరుడు నికోలస్ ఒటమెండీ మాట్లాడుతూ.. ఖతార్‌లో సాధించిన గెలుపు దేశాన్ని ఒక్కటి చేసిందన్నాడు. ఆ జ్ఞాపకాలు మాకు మరింత బలాన్ని ఇస్తున్నాయి.. అదే పట్టుదలతో మళ్లీ బరిలోకి దిగబోతున్నామని వెల్లడించారు. కానీ, మెస్సితో కలిసి ఆడటం నాకు చాలా గర్వంగా అనిపిస్తుంటుంది.. అతడు అసాధారణ వ్యక్తి.. స్టేడియంలో మెస్సి ఓ యోధుడు కనిపిస్తాడని పేర్కొన్నాడు.

# శ్రేయస్?ను పక్కన పెట్టి సూర్యను పెట్టారేంటి.. సోనీ స్పోర్ట్స్‌పై నెటిజన్స్ ఫైర్






**హైదరాబాద్ పెన్ పవర్:** భారత టీ20 జట్టు కెప్టెన్సీ లొల్లి ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. టీ20 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత బీసీసీఐ ఊహించని విధంగా సూర్యకుమార్ యాదవ్‌ను కెప్టెన్సీ నుంచి తప్పించి.. అతని ప్లేస్‌లో శ్రేయస్ అయ్యర్‌ను కొత్త కెప్టెన్‌గా ప్రకటించింది. ఈ ఐర్లాండ్, ఇంగ్లాండ్ టూర్ల కోసం కొత్త టీమ్ ని ప్రకటించింది. అఫీషియల్ బ్రాడ్‌కాస్టర్ సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ చేసిన ఒక పెద్ద పొరపాటుపై ఇప్పుడు నెటిజన్లు తీవ్రంగా మండిపడుతున్నారు.

**కొత్త కెప్టెన్‌కు నో ఛాన్స్.. పాత కెప్టెన్‌తో ప్రోమో:**

ఈరోజు (జూన్ 16, మంగళవారం) మధ్యాహ్నం 12:18 గంటలకి సోనీ స్పోర్ట్స్ ఇంగ్లాండ్ సిరీస్ కోసం భారీ హైప్ ఇచ్చేలా విడుదల చేసిన ప్రోమో వీడియోను ఎక్స్ (ఠ) లో పోస్ట్ చేసింది. గత ఏడాది ఇంగ్లాండ్‌తో జరిగిన 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ విజువల్స్‌ను వాడుకుంటూ ఈ వైట్-బాల్ సిరీస్ కోసం బిల్డప్ ఇచ్చింది. కానీ, ఇక్కడే సోనీ టీమ్ ఒక పెద్ద బ్లండర్ మిస్టేక్ చేసింది. టీమిండియా లేటెస్ట్ అప్‌డేట్స్‌ను మర్చిపోయి.. కొత్త కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ విజువల్స్ పెట్టకుండా, మాజీ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌ను మెయిన్ ఫేస్‌గా చూపిస్తూ ప్రోమో వదిలింది.

**ప్రోమోలో లేని అయ్యర్.. మీమ్స్‌తో ఫ్యాన్స్ లొల్లి:**

ఈ వీడియో కాస్తా క్షణాల్లో సోషల్ మీడియాలో వైరల్ అయిపోయింది. దాంతో క్రికెట్ ఫ్యాన్స్ బీసీసీఐ ఏమో సూర్యను కెప్టెన్సీ నుంచి తీసేస్తే.. సోనీ స్పోర్ట్స్ ఏమో ప్రోమో నుంచి కొత్త కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌ను తీసేసి సూర్యను తెచ్చిందంటూ మీమ్స్ వేసి జోకులు పేల్చారు. ఫ్యాన్స్ తప్పును ఎత్తిచూపడంతో అలర్ట్ అయిన సోనీ స్పోర్ట్స్.. వెంటనే ఆ ట్వీట్‌ను డిలీట్ చేసింది. ఇప్పటి వరకు కొత్త ప్రోమో అయితే రాలేదు కానీ, తప్పును సరిదిద్దుకుని త్వరలోనే కొత్తది రిలీజ్ చేయనున్నారు.

**కావాలనే శ్రేయస్‌ను పక్కన పెట్టలేదు:**

సాధారణంగా భారత్ లో జరిగే హోమ్ మ్యాచ్‌ల బ్రాడ్‌కాస్టింగ్ రైట్స్ స్టార్ స్పోర్ట్స్ (ఘ్ఖుతీ వాజూశీతీం) దగ్గర ఉన్నాయి. కొత్త కెప్టెన్, పంజాబ్ కింగ్స్ కెప్టెన్ అయిన శ్రేయస్ అయ్యర్ గత చాలా కాలంగా ఇండియా తరఫున టీ20 మ్యాచ్‌లు ఆడలేదు.. దాంతో సోనీ స్పోర్ట్స్ దగ్గర శ్రేయస్ బ్లూ జెర్సీలో ఉన్న విజువల్స్ ఏవీ అందుబాటులో లేవు.. అందుకే వాళ్లు సూర్యకుమార్ యాదవ్ ఫుటేజ్‌ని వాడాల్సి వచ్చింది.

**ఇంగ్లాండ్ టూర్‌కు వెళ్లే టీమిండియా:**

శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ, రవి బిష్ణోయ్, అభిషేక్ శర్మ, నితీష్ కుమార్ రెడ్డి, మహమ్మద్ సిరాజ్, సంజు శాంసన్ (వికెట్ కీపర్), అక్షర్ పటేల్, హర్షిత్ రాణా, ఇషాన్ కిషన్, వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్, శివమ్ దూబే, వరుణ్ చక్రవర్తి, ప్రిన్స్ యాదవ్, వైభవ్ సూర్యవంశీ.



# ఆ మూవీతో సమంత స్పెషల్ బాండ్.. 'అదే నా బెస్ట్'





టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత చాలా కాలం తర్వాత 'మా ఇంటి బంగారం' సినిమాతో మన ముందుకు రాబోతున్నారు. నందిని రెడ్డి దర్శకత్వంలో వస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ జూన్ 19న విడుదల కానుంది. ప్రస్తుతం ఈ సినిమా ప్రమోషన్స్ లో ఫుల్ బిజీగా గడుపుతున్న సమంత.. తాజాగా పాల్గొన్న ఒక ఇంటర్వ్యూలో తన కెరీర్, సినిమాలపై కొన్ని ఆసక్తికరమైన కామెంట్స్ చేశారు. ముఖ్యంగా తన మొదటి సినిమా 'ఏ మాయ చేసావే' పై ఆమె చూపించిన ప్రేమ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఆ వివరాలు చూద్దాం..

**ర్యాపిడ్ ఫైర్ రౌండ్‌లో సమంత ఇంట్రెస్టింగ్ ఆన్సర్స్:**

ఇక ప్రమోషన్స్ లో భాగంగా జరిగిన ఒక ఇంటర్వ్యూలో సమంతకు కొన్ని క్రేజీ ప్రశ్నలు ఎదురయ్యాయి. ర్యాపిడ్ ఫైర్ రౌండ్‌లో ఆమె నటించిన హిట్ సినిమాలలో ఒకదాన్ని ఎంచుకోమని అడిగారు. ముందుగా 'ఏ మాయ చేసావే' లేదా 'ఈగ' అని అడగగా.. సమంత ఏమాత్రం ఆలోచించకుండా 'ఏ మాయ చేసావే' వైపే మొగ్గు చూపారు. ఆ సినిమానే తనకు కెరీర్ ఇచ్చిందని, అది లేకపోతే 'ఈగ' లాంటి పెద్ద ప్రాజెక్టులు వచ్చేవి కావని క్లారిటీ ఇచ్చారు.

**'రంగస్థలం', 'ఓ బేబీ'లకే ఓటు వేసిన సామ్:**

ప్రశ్నలు కొనసాగుతూ.. 'ఓ బేబీ' లేదా 'అ ఆ' అని అడగగా ఆమె 'ఓ బేబీ'ని ఎంచుకున్నారు. అలాగే లేడీ ఓరియెంటెడ్ ఫిల్మ్ 'యశోద' లేదా 'రంగస్థలం' లలో దేన్ని ఇష్టపడతారని అడిగితే.. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సరసన నటించిన 'రంగస్థలం' చిత్రానికే సమంత ఓటు వేశారు. ఇక వెబ్ సిరీస్ ల విషయానికి వస్తే 'సిటాడెల్' కంటే 'ది ఫ్యామిలీ మ్యాన్' వైపే మొగ్గు చూపారు.

**'ఫ్యామిలీ మ్యాన్' ని కాదని మళ్ళీ 'ఏ మాయ చేసావే':**

అయితే అసలైన ట్విస్ట్ చివర్లో ఎదురైంది. సమంతకు భారీ గుర్తింపు తెచ్చిన 'ది ఫ్యామిలీ మ్యాన్' సిరీస్ లేదా ఆమె మొదటి చిత్రం 'ఏ మాయ చేసావే' లో ఏది బెస్ట్ అని హోస్ట్ అడిగారు. దానికి కూడా సమంత 'ఏ మాయ చేసావే' సినిమానే ఎంచుకున్నారు. "ఆ సినిమా లేకపోతే ఈ రోజు నేను ఇక్కడ ఉండేదాన్ని కాదు, అది నా జీవితాన్ని మార్చేసింది" అంటూ తన డెబ్యూ మూవీపై ఉన్న స్పెషల్ బాండ్ ను బయటపెట్టారు.

**నెట్టింట తెగ వైరల్ అవుతున్న వీడియో:**

సమంత చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా చక్కర్లు కొడుతున్నాయి. దీనికి ఒక ముఖ్యమైన కారణం కూడా ఉంది. 'ది ఫ్యామిలీ మ్యాన్' సిరీస్‌కు సమంత భర్త రాజ్ నిడిమోరు దర్శకుడు కాగా.. 'ఏ మాయ చేసావే' సినిమాలో ఆమె మాజీ భర్త నాగచైతన్య హీరోగా నటించారు. అయినప్పటికీ, సమంత వ్యక్తిగత విషయాలను పక్కన పెట్టి.. తన సినీ ప్రయాణానికి పునాది వేసిన మొదటి చిత్రానికే పెద్ద పీట వేయడం నెటిజన్ల మనసులను గెలుచుకుంటోంది... చివరగా చెప్పాలంటే, ఎంత ఎదిగినా ఒదిగి ఉండడం అంటే ఇదేనేమో. సమంత నేడు పాన్-ఇండియా స్టార్‌గా ఎంతటి గుర్తింపు తెచ్చుకున్నా.. తనను ఇండస్ట్రీకి పరిచయం చేసిన మొదటి సినిమాను, ఆ పాత్రను గుండెల్లో దాచుకుందని ఈ ఇంటర్వ్యూతో ప్రూవ్ అయింది. మరి జూన్ 19న రాబోతున్న 'మా ఇంటి బంగారం' సినిమాతో సమంత ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేయబోతుందో చూడాలి!

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D:NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com